Morning Edition

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 138 FRIDAY 19th AUGUST 1949 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

317499

జమీందారీ రద్దుచట్టం నిబంధనలు 2-వ పేజీ

భారతాభ్యుదయం అమెరికన్ పత్రికా ప్రశంస 2-వ పేజీ

రాష్ట్రశాసనసభల ఎన్నికల విషయంలో గవర్నర్ జనరల్‌కు ప్రత్యేకాధికారం

ఏ మార్పులైనా చేయుటకు వీలుగా 1935 ఇండియా చట్టసవరణ పరిషత్తు ఆమోదం

కాందిశీకుల ఆస్తిపాలన విషయంలో పార్లమెంటుకు శాసనాధికారం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 పరిష్కృతమైన 1935 ఇండియా చట్టాన్ని రెండిందాలుగా సవరిస్తూ శ్రీ గోపాలస్వామి అయ్యంగారు తెచ్చిన బిల్లును రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించడంతో అది చట్టరూపాన్ని పొందింది

గోపాలస్వామి అయ్యంగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం ఇండియన్ పార్లమెంటుకు శరణార్థుల విషయమై వివిధ నిబంధనలను చేయడానికి అధికారం లభిస్తుంది రాజ్యాంగపరిషత్తు అంత చర్చకు దిగకుండానే ఈ అంశాన్ని అంగీకరించింది

ఈ బిల్లులోని రెండోభాగం 1935 చట్టంలోని 291 సవరించటానికి ఉద్దేశించబడింది. దీని ప్రకారం, రాష్ట్రశాసనసభల విషయంలో వాటి నిర్మాణము, ప్రాంతీయ నియోజకవర్గనిర్ణయము, ఓటర్ల విధులు, నిబంధనలు, ఎన్నికల ఏర్పాటు, ఓటింగు పద్ధతి— వీటికి సంబంధించి ఎటువంటి మార్పులైనా సరే చేయడానికి గవర్నర్ జనరల్‌కు సర్వాధికారాలు లభిస్తున్నవి

రాజ్యాంగ పరిషత్తులో నేడు జరిగిన చర్చలో ఈ బిల్లుకు సభ్యుల తీవ్ర విమర్శలకు గురిఅయింది శ్రీయుతులు పంజాబ్‌రావు దేశముఖ్, ప్రొఫెసర్ కె టి షా, హెచ్ వి కామత్, పోకర్ సాహెబ్, భాజీ సయ్యద్ కరీముద్దీన్‌లు, తీవ్రంగా విమర్శించారు శ్రీయుతులు విశ్వనాథదాస్, మహావీర్ త్యాగి, వజీరుద్దీన్ అహ్మద్‌లు బలపరచారు

శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్, పోకర్ సాహెబ్‌లు కలిసి మూడు సవరణలు ప్రతిపాదించారు ఇందులో రెండు ఈ బిల్లును సిలెక్టుకమిటీకి పంపించవలెనని కోరుతూ వచ్చాయి పోకర్ సాహెబ్ సవరణను పరిషత్తు తిరస్కరించింది. శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్ తన సవరణను ఉపసంహరించుకున్నారు మూడో సవరణ శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్ ప్రతిపాదించిందే దీన్ని పరిషత్తు ఆమోదించింది ఈ సవరణను అంగీకరించడంవల్ల ఈ బిల్లు ప్రకారం గవర్నర్ జనరల్ జారీచేసిన ప్రతి ఉత్తర్వును పార్లమెంటు ముందుపెట్టుకోవలసి వుంటుంది

ఈ బిల్లునుగూర్చి జరిగిన చర్చలో సభ్యులు చేసిన విమర్శలకు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, డా॥ అంబేద్కర్‌లు సమాధానం చెప్పారు సమగ్రతకు ఈ బిలును చట్టబద్ధమైన ఔద్ధత్యంగానూ మానసికదౌర్బల్యంగానూ, నైతిక పతనహేతువుగానూ వర్ణించారు శ్రీ అయ్యంగారు తమ ప్రత్యుత్తరంలో ఈ విమర్శకులను తీవ్రంగాఖండిస్తూ ఇందులో చట్టబద్ధమైన ఔద్ధత్యాన్ని ద్యోతకపరచే అంశం ఒక్కటికూడా లేదని అన్నారు

కొంతమంది ఈ బిల్లును ప్రవేశపెట్టడంలో రాజకీయప్రయోజనాలను సాధించాలనే సంకల్పం ద్యోతకమౌతున్నదని విమర్శించారు డా॥ అంబేద్కర్ ఈ విధమైన విమర్శనను తీవ్రంగా నిరసించారు పూర్వం ఇండియా గట్టాన్ని సవరిస్తున్నప్పుడు జరిగిన పొరపాటును సర్దుబాటు చేయడానికే ఈబిల్లు ప్రవేశపెట్టబడింది శాసనసభల నిర్మాణాన్నిగూర్చి విశిష్టాధికారాలు గవర్నర్ జనరల్‌కు ఇవ్వడంలో ఒకకారణం వుంది భారతదేశం విభక్తమైన తరువాత ఒక చోటి జనాభా ఇంకో చోటికి పూరడంగూడా జరిగింది ప్రత్యేకం ఇటువంటి మార్పులను పురస్కరించుకొనే ఈ అధికారాన్ని గవర్నర్ జనరల్‌కు ఇస్తున్నాము పూర్వమైతే ఈ అధికారాలు మంత్రివర్గ సహితుడైన సార్వభౌమునికి వుండేవి ఇప్పుడు మనం ఈ బిల్లుద్వారా వాటిని గవర్నర్ జనరల్ పరం చేస్తున్నామని డా॥ అంబేద్కర్ అన్నారు

నేడు రాజ్యాంగ పరిషత్తు శ్రీ నిటి కృష్ణమాచారి అధ్యక్షతను సమావేశమైంది అనారోగ్య కారణంగా డా॥ రాజేంద్రప్రసాద్ పరిషత్తుకు హాజరుకాలేకపోయిన కారణంగా ఈయన అధ్యక్షతవహించారు

పరిషత్తులో శ్రీ గోపాలస్వామి అయ్యంగారు బిల్లు ప్రవేశపెట్టారో లేదో శ్రీయుతులు కామత్, హజ్రత్ మొహానీలు లేచి, మూడు కారణాలచేత ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు వీలులేదని ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరునిచ్చారు వారు చెప్పిన కారణాలలో ఒకటి రాజ్యాంగ పరిషత్తులో ఒక బిల్లును ప్రవేశపెట్టాలంటే 15 రోజులకోటీసన్నా ఇవ్వాలి, లేదా అధ్యక్షుని అనుమతినన్నా పొందాలి రెండు, 1935 ఇండియా చట్టం 8 వ సెక్షనులో (1-ఎ) అనే సబ్ సెక్షను లేనేలేదు మూడు, రెండు ప్రత్యేక విషయాలను సాధించే నిమిత్తం రెండు బిలులు తీసుకురావాలిగాని ఒక బిల్లు పనికిరాదు

శ్రీ అయ్యంగారు ఈ వాదనలను పరాభూతంచేస్తూ ఒకే చట్టంలో వంద సెక్షను

(8-వ పేజీ చూడుడు)

ఎంత వస్త్రమైనా వెంటతీసుకొని వెళ్లవచ్చు

బొంబాయి, ఆగస్టు 18 ఏ వ్యక్తిఅయినా ఇండియాలో ఏ ప్రాంతంనుంచి మరో ప్రాంతానికైనా ఎంత గుడ్డనైనా తన స్వంత సామానుగా ఏ ప్రయాణసాధనం ద్వారానైనా సరే తీసుకుపోవచ్చునని అనుమతిస్తున్నానని టెక్స్‌టైలు కమిషనర్ భారత ప్రభుత్వానికి ఈవేళ తెలియజేశారు

కూచ్ బీహార్

త్వరలోనే కేంద్రప్రభుత్వం వశమయ్యే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 ప బెంగాల్, అస్సాం రాష్ట్రముల మధ్యనున్న కూచ్ బీహార్ సంస్థానము, త్వరలోనే కేంద్రప్రభుత్వ పాలితప్రాంతం కాగలదని, నేడు తెలియవచ్చినది కూచ్‌బీహార్ సంస్థానాధిపతి, మహారాజా జగద్దీపేంద్ర నారాయణ, ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు ఒకవారంలోపల, భారత ప్రభుత్వ సంస్థానశాఖ వారితో ఒకంబిక కుదుర్పుకొని చేస్తారాలు పెట్టునని తెలియుచున్నది

కూచ్‌బీహార్ సంస్థానవైశాల్యం, 1818 చతురపు మైళ్ళు సాలీనా ఆదాయం కోటి రూపాయిలు దీన్ని పశ్చిమ బెంగాల్‌లో కలిపేశాన్నా, కేంద్రప్రభుత్వ పరిపాలిత ప్రాంతం చేయుటే మంచిదని ప్రజలు తలంచుచున్నట్లు మహారాజా చెప్పెను

కాశ్మీర్ యుద్ధ విరమణ సమస్యపై రౌండ్ టేబిల్ సమావేశ విరమణ

కాశ్మీర్ కమీషన్ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 18 కాశ్మీర్ సంధి సమస్యపై చర్చించటానికి మధ్యవర్తి సంఘం ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్యవచ్చే వారం ఢిల్లీలో జరగాలని ప్రతిపాదించిన సమావేశానికి స్వస్తి చెప్పటమైనదని మధ్యవర్తి సంఘం నేడు ప్రకటించినది. తమ ప్రతిపాదనలకు ఇండియా పాకిస్థాన్‌లు ఇచ్చిన జవాబులను చూసిన మీదట ప్రస్తుతానికిసమావేశపు ఆలోచన వదలుకొనటం ఉత్తమమని తాను నిర్ణయించుకున్నట్లు మధ్యవర్తి సంఘం ఆ ప్రకటనలో తెలియ జేసినది

ఈ విషయమై పూర్తి ఎవరాలను వెల్లడిస్తూ మధ్యవర్తి సంఘం రేపొక ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది

రజ్వీ విచారణలో సమితి జోక్యంకలిగించుకోవాలట

కరాచీలో నెలకొన్న ప్రపంచ ముస్లిం సభ చర్య

కరాచీ, ఆగస్టు 18 ప్రస్తుతం హత్య కేసులో విచారించబడుతున్న రజాకార్ నాయకుడు కాశిం రజ్వీకి తన తరపున వాదించటానికి తగిన న్యాయ సహాయం లేకుండా చేయబడ్డదనీ, ఐక్యరాజ్య సమితి ఈ విషయంలో జోక్యం కలిగించుకోవాలనీ ప్రపంచ ముస్లిం సభ ఈవేళ కోరినది కరాచీలో ఉన్న ఈ సభ కార్యాలయం సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీకి ఒక తంతివార్తను పంపుతూ "లండన్ న్యాయవాదులు రాబర్ట్స్, లెక్‌లకు ఉర్దూ రాదన్న కారణంమీద రజ్వీ తరపున వాదించటానికి అనుమతిఇవ్వలేదు కాని ఆ విచారణ జరుపుతున్న సంఘాధ్యక్షునికీ, ప్రాసిక్యూటర్‌కీకూడా ఉర్దూ రాదు ఈవిధంగా న్యాయవాద్రుకమమితి నిరాకరించటం శోచనీయంగా తెలియజేసినది.

ఈ తంతివార్త నకలు ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధిఅయిన కల్నల్ రహీంకుకూడా పంపబడింది

భారతదేశమునకు శాస్త్రప్రవీణులలోపం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 భారతదేశమునకు వచ్చే 10 ఏళ్ళలోను 50 వేలమంది ప్రవీణులు కావలసి యుండునని ప్రభుత్వము నిర్ణయించిన పరిపాలనా సంఘము వారు తమ నివేదికలో తెలిపిరి పరిశ్రమలందు ప్రవీణులలోపము 20 నుండి 29 వంతులు తక్కువనీ, వ్యవసాయములో ఆరు వేలమంది ఎక్కువగా యున్నారని తెలియజేయబడినది అయితే ఈ ఆరువేలమంది ఎక్కువగా యున్నారనివది ప్రభుత్వము సాగించుచున్న పరిశోధన, సలహాసంఘ కార్యకలాపముల దృష్ట్యానేగాని ఇతరముగా కాదు

యూరప్ రాజ్యాలకు అమెరికా సైనికసహాయం

50% తగ్గించాలని ప్రజాప్రతినిధిసభ తీర్మానం

వాషింగ్టన్, ఆగస్టు 18 ఐరోపా రాజ్యాలకు ఆయుధసామగ్రి సరఫరా ప్రణాళికలో 50% తగ్గించుటకు, అమెరికన్ ప్రజాప్రతినిధిసభ నేడు తీర్మానించింది

సంస్థాన జిల్లా సివిల్ పరిపాలనాధికార్ల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 17 హైదరాబాద్ జిల్లాల సివిల్ పరిపాలనాధికార్లే సమావేశం నేడు జరిగినప్పుడు, సంస్థాన ప్రభుత్వ సరఫరాశాఖ సభ్యుడు పి హెచ్ కృష్ణరావుగారు, సంస్థానంలో ఒక్కడుకూడా ఆకలివల్ల తపించిపోకుండా నుండునట్లు చూడవలసిందని సివిల్ పరిపాలనాధికార్లను హెచ్చరించారు 1949-50 సంవత్సరానికి ఏయే జిల్లాలు ఎంత ధాన్యసేకరణ చెయ్యవలసిందీ కోటా నిర్ణయించటానికిగాను యీ సమావేశం ఏర్పాటు చెయ్యబడింది సంస్థానానికి యీ సంవత్సరానికి మొత్తం 4 లక్షల టన్నుల కాయధాన్యాలు అవసరమని కృష్ణరావుగారన్నారు ధాన్యసేకరణ యిప్పటివరకు పూర్తి సంతృప్తికరంగా లేదనీ, ధాన్యం నిలవ చేయుట, రహస్య వర్తకం చేయుట, దొంగతనంగా యితర ప్రదేశాలకు రవాణాచేయుట, పెందలైన చట్టవిరుద్ధమైన పనులను ఆరికట్టటానికి సివిల్ పరిపాలనాధికార్లు తీవ్రమైన చర్యలు తీసుకోవలెననీ, యిప్పటికే కొంతమంది భూస్వాములవద్ద, పెద్ద పెద్ద వర్తకులవద్ద ధాన్యం నిల్వలు ఉన్నాయనీ, అధిక ధరయివ్వనిదే వాటిని విడుదల చేయుటకు వారు యిష్టపడటంలేదనీ, దీనిని గురించి తగు చర్య తీసుకోవలసియున్నదని ఆయన అన్నారు

సమావేశాన్ని ప్రారంభించిన ప్రధాన సివిల్ పరిపాలనాధికారి డి ఎస్ బాఖ్లే, ధాన్యం కంట్రోలుయొక్క ఉద్దేశ్యం ప్రతి పౌరునకు అవసరమగు ధాన్యం న్యాయమైన ధరకు లభించునట్లు చేయుటయేనని అన్నారు, రేషనింగువల్లనే ధాన్యం న్యాయంగా పంపకం కాగల దన్నారు 24మంది కంటే ఎక్కువమందితో గూడిన విందులను జరుపకుండా చూడవలెనని అన్నారు

కాంటన్, హాంకాంగ్ వైపు శరవేగంతో కమ్యూనిస్టు సేనలపురోగమనం

అప్పుడే హాంకాంగ్ 300 మైళ్ల దూరంలోకి వచ్చినట్లు వార్త

హాంకాంగు, ఆగస్టు 18 తూర్పుతీరాన ఉన్న పూచౌను ఆక్రమించిన తరవాత జనరల్ చెన్ యీ కమ్యూనిస్టు సేనలు ఈ వేళ హాంకాంగువైపు, కాంటన్ వైపు ఉరకలు వేసుతంటూ పెడుతున్నాయి అని అప్పుడే హాంకాంగుకు మూడువందల మైళ్ళ దూరంలో ఉన్న ఎమ్యోయ్ ఘూపించాయని తెలుస్తోంది

జాతీయ రక్షణశ్రేణికి ఇంకొక పెద్ద ప్రమాదంకూడా వచ్చేటట్లుంది

ఇది హ్యూబాన్ రాష్ట్రానికి తాత్కాలిక రాజధానిగా ఉన్న ఫాంయాంగ్ నగరం మీదికి విరుచుకుపడేటట్లుంది

కమ్యూనిస్టులవైపు సానుభూతి ఉన్న వార్తలనుబట్టి చూస్తే-హాంకాంగ్ - కాంటన్ రైల్వేమీద ఉన్న హెంగ్యాంగ్, లెయూంగ్ నగరాలకు కాలీ చెయ్యమని తాఖీదులు పంపించినట్లు కనిపిస్తుంది కాని కాంటన్‌లో ఈ వార్తలు నిజమే అని ఆనడం లేదు

వాయవ్య దిశలోకూడా కమ్యూనిస్టు సేనలుకియాంగ్‌సు రాష్ట్రానికి ముఖ్యపట్టణమైన లాంచౌ పట్టణానికి సమీపిస్తున్నట్లు తెలుస్తుంది ఈ లాంచౌ నగరం రష్యాలో గల భూతలాకాశ మార్గాలకు ప్రధానమైన కూడలి

ఒక జాతీయ సేనాధికారి ఈవేళ కమ్యూనిస్టు సేనలన్నీ మధ్య చైనాలో కేంద్రీకరించబడ్డాయని అన్నాడు అయితే కేవలం కాగితాలమీద లెఖ్ఖప్రకారం ఈ సేనలు 6 లక్షలదాకా ఉండవచ్చునుగాని, చాలామంది సేనలోనించి పారిపోవడం చేత ఇవి 3 లక్షలకు మించి ఉండవని ఈయన అన్నాడు

హైద్రాబాదు కమ్యూనిస్టులదురాగతం

తపాలా బస్సుమీద కాల్పులు

భద్రాచలం, ఆగస్టు 18 హైద్రాబాదు కమ్యూనిస్టులు ఈవేళ పొద్దున్న ఏజన్సీ తపాలా తీసుకుపోతూన్న బస్సు పాలవంచ సమీపంచే సరికి దానిమీద తుపాకులు కాల్చారు పాలవంచ ఇక్కడికి పదిమైళ్ల దూరంలో ఉంది బస్సులో ఉన్న ఒక వ్యక్తికి గాయాలు తగిలాయి డ్రైవరు, ఓవరుసీరు మహమ్మద్ అబ్బాసు చాపువానిలో దెబ్బలు తగలకుండా తప్పించుకున్నారు పోలీసులు ఈప్రాంతం అంతా భద్రంగా కాపలా కాస్తున్నారు

టర్కీలో భూకంపం

విశేషజననష్టం

అంకారా, ఆగస్టు 18 ఆగ్నేయ అనటోలియా రాష్ట్రంలో నేడొక గొప్ప భూకంపం కిచ్చినదనీ, ఎర్జెరుం ప్రాంతంలో చాలమంది ప్రజలు మరణించి ఉంటారనీ టర్కీ అధికారవార్తాసంస్థ తెలియజేస్తున్నది ఎందరు మరణించిందీ ఇంకా తెలియదనీ, కూలిపోయిన ఇళ్ళలో చిక్కటం జరుగుతున్నదనీ, భూకంపానికి కేంద్రమైన ఆగాకడీ గ్రామం పూర్తిగా ధ్వంసమైనదనీ, ఆ వార్తా సంస్థ వెల్లడిస్తున్నది

బ్రిటన్ అమెరికాల ఆర్థికసహకారసమస్య

వాషింగ్టన్, ఆగస్టు 17 అమెరికా విదేశమంత్రి డీన్ ఎచిసన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, బ్రిటను ఆర్థిక సమస్యల పరిష్కారం బ్రిటను అమెరికాల సన్నిహిత సంబంధం ద్వారా సాధ్యమవుతుందా అన్న విషయం గురించి అధికారవర్గాలు చర్చించినట్లు చెప్పారు. రెండు దేశాలమధ్య ఆర్థిక ఐక్యతనుగురించి ఆలోచన జరగలేదనీ, అది అవసరంకాదనీ ఆయన అన్నారు

బ్రిటను అమెరికాలమధ్య ఆర్థిక ఐక్యతా, పెట్టుబడులూ కూలీలూ స్వేచ్ఛగా ఇచ్చి పుచ్చుకొనడమూ, సమష్టి పౌరస్వత్వమూ ఉండాలనే సూచనను అమెరికా ప్రభుత్వోద్యోగులు చర్చించినట్లు నిన్న ఒక వాల్‌స్ట్రీటు పత్రికావిలేఖరి వ్రాశాడు

బ్రిటను విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్, బ్రిటను డాలరు ప్రతిష్ఠంభనను గురించి అమెరికాలో జరుగనున్న చర్చల విషయమై బ్రిటను ప్రధానితో నిన్న ఆరంభించిన సంతనాలు నేడు కూడా సాగించారు

బ్రిటను పునర్నిర్మాణమున్నూ, వివిధ ఆర్థికవిధానాలున్నూ సరిగా అమలు జరుగవందుకు అమెరికానుంచి వస్తున్న విమర్శలు బ్రిటిషువారిని ఆందోళన పరుస్తున్నవి రానున్న వాషింగ్టను చర్చలలో ఈ విమర్శలన్ని బ్రిటనకు నష్టం కలగవచ్చు ఈ విమర్శలలో చాలాభాగం అమెరికను ప్రభుత్వంవారు ఆమోదించేవే అమెరికా కాంగ్రెసుసభ వారి విమర్శలను తప్పక పాటిస్తారు అందుచేత అమెరికను మధ్యవర్తులు తాము అవసరమని తోచిన చర్యలకు కూడా ఒప్పుకొనక పోవచ్చును

ఆస్ట్రేలియా భారతదేశాల వ్యాపారాభివృద్ధికి కోటి పౌండ్లతో ప్రత్యేకనౌకాసంస్థస్థాపనకునిర్ణయం

సిడ్నీ, ఆగస్టు 17 ఆస్ట్రేలియా భారతదేశముల మధ్య ఓడ వ్యాపారము పెంచుటకు భారత ప్రభుత్వమువారు ఒకకోటి ఆస్ట్రేలియన్ పౌండ్లతో ఒక సంస్థ నేర్పరుచుచున్నారని ఆస్ట్రేలియా యందలి భారత వాణిజ్య కమిషనరు బక్షీగారు నేడు వెల్లడించిరి రెండు దేశముల మధ్య వాణిజ్యము పెరుగుట అవసరమని తన ప్రభుత్వమువారు తలచుచున్నారని బక్షీగారనిరి ఐరోపాఖండముతోను, అమెరికాతోను వర్తకము పెంచుటకు యిట్టి సంస్థలే ఏర్పరుపబడునని ఆయన చెప్పెను ఈ సంస్థపేరు ఇండియా తూర్పన్ సీస్ కార్పొరేషను ఈ సంస్థ పెట్టుబడి ద్రవ్యములో భారత ప్రభుత్వమువారు 100 కి 51 వంతులు, పింధియా స్టీమ్ నావిగేషను కంపెనీవారు 100 కి 26 వంతులు, ప్రజలు తక్కిన 23 వంతులు ఒసంగెదరని బక్షీగారనిరి

ఇప్పుడు సిడ్నీలోనున్న 10 పేలటన్నుల నౌకలు 'బొంబాయి' 'మెల్‌బోరన్'లో నున్న ఓడ 'పెస్టు బెంగాలు' ఈ మాసములో అటుయిటు వర్తకము సాగించును

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల రాజీనామా

బొంబాయి, ఆగస్టు 18 కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేయుటకు ఈ మధ్య బొంబాయి కాంగ్రెసు సంఘము చేసిన నిర్ణయము ననుసరించి బొంబాయిరాష్ట్ర, జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘ నిర్వాహకులు అందరూ తమ పదవులకు రాజీనామా నిచ్చిరి

భారత రైల్వేల అభివృద్ధికి ప్రపంచ బ్యాంక్ ఋణం

34 మిలియన్ డాలర్లు మంజూరు

వాషింగ్టన్, ఆగస్టు 18: భారత రైల్వేల పునర్నిర్మాణమూ, అభివృద్ధి నిమిత్తం ప్రపంచ బ్యాంకు, నేడు 34 మిలియన్ డాలర్లు అప్పును మంజూరుచేసినది

ఈ అప్పులో కొంతభాగం రైలింజన్లనూ, బాయిలర్లనూ, బదిభాగాలనూ కొనటానికి ఉపయోగపడుతుంది

అప్పు 15 ఏళ్ళలో చెల్లించాలి 100 కి సంలినికి మూడు డాలర్లు వడ్డీ ఇదికాక 100 కి ఒక డాలర్ కమిషన్‌కూడా చెల్లించాలి డబ్బు ఇవ్వటం 1950 ఆగస్టు 1 వ తేదీన ప్రారంభమవుతుంది

భారత రాయబారి విజయలక్ష్మి పండిట్ తన దేశం తరపున ఈ ఋణపత్రంపై సంతకంచేసింది

బ్యాంక్ అధ్యక్షుడు యూజిన్ బ్లాక్ ఈ పరిష్కారాన్ని వెల్లడిస్తూ ఇకముందు కూడ ఇండియాకు అవసరపు అప్పులను మొత్తం 7 కోట్ల డాలర్లవరకూ ఇవ్వాలని ఆశిస్తున్నామని అన్నాడు మొదటి అప్పు భారతరైల్వేలను సుస్థితిలోకి తెచ్చి దేశాభివృద్ధికి తోడ్పడగలదని ఆయన అన్నాడు

హైద్రాబాద్‌కు శ్యామసుందర్ రాక

హైదరాబాద్, ఆగస్టు 18 హైద్రాబాద్ నిమ్నజాతి ఎసాసియేషన్ (ప్రస్తుతం రద్దయినది) నాయకుడూ, సెప్టెంబర్‌లో లాయకాలీ ప్రభుత్వం తరపున సిడ్నీ కాటన్ విమానంలో సమితికి ఫిర్యాదు చేయుటానికి వెళ్ళిన ప్రతినిధి వర్గంలో సభ్యుడూ అయిన శ్యామసుందర్ భారత ప్రభుత్వ అనుమతితో హైదరాబాద్‌కు తిరిగి వచ్చాడు పోలీసు చర్యకు ముందు ఇతడు కాశింరజ్వీతో కలిసి, సంస్థానం స్వతంత్రంగా ఉండాలని అతీవ్రంగా వాదించాడు (స్వ వి)

చంగల్పటు జిలాలోను తిరుత్తాని, తూర్పుగోదావరి నెల్లూరు, విశాఖపట్నం జిల్లాలలో ఇనాం గ్రామాలశిస్తులు తగ్గించిన రేట్లు యీవారం గజెటులో ప్రకటించబడినవి

గంటల పంచాంగం

విరోధి సం॥ శ్రావణ బ॥ దశమి 1949 సం॥ ఆగస్టు 19 శుక్రవారం
శు॥ దశమి సా 6-44 వ్య రా 1 21
వర్జ్యం ఉ 6-20 ల 7-59 కు
బ॥ ఏకాదశి ఆగస్టు 20 శనివారం
శ॥ ఏకాదశి సా 6-15 ఆర్ద్రి రా 1-20
వర్జ్యం ప 9-45 ల 11-25 కు.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ శ్రావణ బ॥ దశమి శుక్రవారం

ఆదాయపు పన్ను విధాన సంస్కరణ

1947 సం॥ ఆదాయపు పన్ను (దరియాప్తు కమిటీ) చట్టము ననుసరించి ఫిడరలు కోర్టు న్యాయమూర్తి సర్ యస్. వరదాచారిగారి అధ్యక్షతను జి. యస్. రాజాధ్యక్షు, వి. డి. మజుందార్లతో కూడిన కమిటీ యొకటి నియమింపబడెను. ఆదాయపు పన్ను విధానమును సమగ్రంగా పరిశీలించుటకు యీ కమిటీ ఏర్పాటు చేయబడెను. అన్నిటికన్న ముఖ్యముగా ఆదాయపు పన్నును సక్రమంగా చెల్లింపక తప్పించుకొనుట కెవరికిని వీలు లేకుండ ప్రస్తుతము అమలు నందున్న ఆదాయపుపన్ను చట్ట నిబంధనలు తగినంత కట్టుదిట్టముగానున్నవా యను విషయమును పరిశీలించుటకై యీకమిటీ ఉద్దేశింపబడెను. ఈ కమిటీ రచించిన నివేదిక రెండు భాగములుగా కేంద్రప్రభుత్వమునకు 1948 సం॥ డిసెంబరులో సమర్పింపబడెను.

ధనాధికులైన వ్యాపారస్థులు యుద్ధకాలములో హెచ్చు లాభములను పొందియుండియు, ఆదాయపు పన్నును తప్పించుకొనుటకై తమ లాభములను కప్పిపుచ్చుచున్నారను అనుమానము ప్రభుత్వమువకు కలిగెను. బ్లాకు మార్కెటు వ్యాపార లాభముల ఆచూకీ తీయవలెననియు, అందుకొరకై కావలసిన లెక్కల సంజాయిషీ వివరములను సేకరించుటకు గాను ఇంకంటాక్సు ఆఫీసర్లకు విశేషాధికారముయివ్వవలెననియు యీ కమిటీ సలహా నిచ్చెను. ఆదాయపు పన్నును తప్పించుకొనెడి వంచకులను ప్రాసిక్యూషను చేయవలెననియు, శాసన సభలలోను, స్థానిక సంస్థలలోను, సభ్యత్వమునకు అయోగ్యులుగా బహిష్కరించ వలెననియు, ఏవైన సంస్థలకు ధర్మకర్తలుగా నున్నయెడల అట్టి ధర్మకర్తృత్వమునుండి తొలగించవలెననియు సూచింపబడెను. బ్లాకుమార్కెటు వ్యాపారము చేసి సందులకును, మీదుమిక్కిలి తమ లాభములను కప్పిపుచ్చి ప్రభుత్వమును వంచించినందులకును, పైజెప్పిన ఆంక్షలుమాత్రమే వారికి విధింపబడు శిక్షలైనయెడల, అవి ఈ వక్రపరిస్థితులను సక్రమ మొనర్చగల ప్రతిక్రియలు కాజాలవు. బ్లాకుమార్కెటు వ్యాపారస్థులింత మాత్రమున బెదరి ఋజువర్తనులగుదురనుట దురూహ్యము-ఆదాయపు పన్నును సక్రమంగా చెల్లింపక తప్పించుకొనెడి వంచకులనరికట్టుటకు తగిన సాధన విధానములను సూచించుటయే యీ కమిటీ యొక్క ముఖ్యకర్తవ్యమై యుండెను.

యుద్ధకాలమందు అధికద్రవ్య చలామణి ప్రబలియున్నదను కారణముచేత, యీ ద్రవ్యోల్బణమునకు ప్రతిక్రియగా, ఆదాయపు పన్ను మొత్తమును, రాగల సంవత్సరమునకు కూడ అడ్వాన్సుగా చెల్లించి ప్రభుత్వమువద్ద డిపాజిట్టుగా ఉంచవలెనని నిర్ణయించిరి. అధికద్రవ్య చలామణి పరిస్థితులు యథాపూర్వముగా మండుటవల్ల, అడ్వాన్సు చెల్లింపుపద్ధతిని రద్దు చేయ వీలులేదని యీ కమిటీ నిశ్చయించి నట్టిది. కాని యీ అడ్వాన్సు ఇంకంటాక్సును చెల్లించుటకై హాజరుగా పైకములేని వారు వడ్డీకైనను యితరత్ర పైకమును తెచ్చి సర్కారుకు వసూలు యివ్వకతప్పదు. ఆ విషయమును యీ కమిటీవారు గ్రహించి, అడ్వాన్సు ఇంకంటాక్సును ఏ సంవత్సరమునకు చెల్లించవలసి యున్నదో ఆ సంవత్సరమునకు అంచనా కట్టబడిన ఆదాయములో నగము వంతునకే, అడ్వాన్సు ఇంకంటాక్సును చెల్లింపవలెనని సూచించిరి. ఈ రీతిగా అడ్వాన్సుగా చెల్లించి ప్రభుత్వము వద్ద నిల్వయుంచిన మొత్తమునకు నూటికి సాలుకు రూ 2 చొ॥ మాత్రమే ప్రభుత్వము వడ్డీయిచ్చుచున్నది. ఇప్పుడిచ్చుచున్న వడ్డీరేటు చాలునని యీ కమిటీ సలహా యిచ్చుచున్నది. అయితే, పైరీతిగా అంచనా కట్టబడిన మొత్తమునకును, సక్రమమైన మొత్తమునకంటె, తక్కువగా లెక్క తేలినప్పుడు, అట్టి తేడా మొత్తమునకు నూటికి సాలుకు రూ 6 చొ॥ అపరాధపు వడ్డీని వ్యాపారస్థుడు చెల్లింపవలెనని యీ కమిటీ సూచించెను. అడ్వాన్సు వసూళ్లపై ప్రభుత్వము వారిచ్చెడి వడ్డీ మొత్తము ఆంధ్రమాత్రముగానున్నది. వ్యాపారస్థునకు ప్రభుత్వము వారిచ్చెడి ఈ నామమాత్ర ప్రతిఫలము కూడ అపరాధపు వడ్డీల వసూళ్లవల్ల శూన్యమగును. మీదు మిక్కిలి అపరాధపు వడ్డీ మొత్తమే హెచ్చుగా లెక్క తేలగలదు. కార్యాచరణలో యీకమిటీ సలహా ఆరీతిగా పరిణమించును అమలులోనున్న ప్రాతపద్ధతికంటె కమిటీ సూచించిన క్రొత్తపద్ధతి అడ్వాన్సు ఆదాయపుపన్ను చెల్లించు వారికి మరింత అనర్థదాయకమనుట నిశ్చయము. ద్రవ్యోల్బణ ప్రతిక్రియ లనెడి పేరుతో ప్రభుత్వమువారు యీ అడ్వాన్సు ఇంకంటాక్సు చెల్లింపు పద్ధతిని ఉపక్రమించిరని కమిటీ నివేదికలో అంగీకరింపబడెను. కాని, యీ పద్ధతిని అమలుపరచి పండ్లుగడచినను నేటికిని ద్రవ్యోల్బణ పరిస్థితి యథాపూర్వముగానే యున్నదనికూడ కమిటీ అంగీకరించెను. కనుక, ద్రవ్యోల్బణమును తగ్గించుట కిది ప్రతిక్రియగా ఉద్దేశింపబడినను ప్రయోజనములేని ప్రతిక్రియయని స్పష్టమైనది. ఆవిషయమును యీ కమిటీ గమనించియు అంగీకరించలేదు. మీదుమిక్కిలి ఆ పద్ధతి నిష్ప్రయోజనకరమని నిర్వచించకపోవుట కేవలము కుతర్కము; హేత్వాభాసము.

హిందూ సమష్టి కుటుంబములకు గల సమష్టి ఆదాయముపై పన్ను విధించుటలో దాక్షిణ్యమును, ఔదార్యమును చూపవలెనని యీ కమిటీ సూచించెను. అన్నదమ్ములొకటిగా ఉన్నయెడల వారి జాయింటు ఆదాయముపై ఇంకంటాక్సును సూపరుటాక్సును విధించు సందర్భములో ప్రాతిపదిక మొత్తమును కొంతమినహాయించి అందుకు పైబడిన మొత్తమునకే ఆదాయపుపన్నును లెక్క కట్టుచున్నారు. ఆరీతిగా మినహాయించెడి ప్రాతిపదిక మొత్తపుప్రమాణమును మూడింతలుగా హెచ్చించవలెనని కమిటీ సూచించెను. ఈ సౌకర్యమును కలుగజేయనియెడల నలుగురు అవిభక్తసోదరులును విభక్త సోదరులై వేర్వేరుగా తక్కువ ఆదాయమును లెక్క చూపించి ఆదాయపు పన్నుభారమును చాలవరకు తప్పించుకొనుచున్నారను కారణముచేత అన్యథా గత్యంతరము లేక కమిటీ సూచించిన సౌకర్యమిది.

సమాన ఆదాయంగల సామాన్య గృహస్థునకును బ్రహ్మచారికిని ఒకేవిధముగా పన్నువిధించుట అక్రమమని యీ కమిటీ ఒక క్రొత్త ధర్మసూత్రమును నిర్వచించినది. గృహస్థు నాశ్రయించుకొని జీవించు నిజదారసుతాదులుండగలరు. కాని బ్రహ్మచారి కట్టి ఆశ్రిత జనముండదనుట నిజమే. ఆశ్రితజనవర్గ సంఖ్య ననుసరించి వారికి వలయు జీవనభృతి మొత్తమును కొంత మినహాయించి మిగతా మొత్తమునుమీదనే ఆదాయపు పన్ను విధించు పద్ధతి ఇంగ్లాండునందమలులో నున్నది. ఈ పద్ధతి అనుసరణీయమే కాని, భారతదేశకుటుంబములందు స్వజనమును నిర్ణయించుటలో నిరాధారులైన సన్నిహితాశ్రితులనుగూడ చేర్చి లెక్కించుటకు అవకాశములను కల్పించుట అవసరము.

ఆసామీయొక్క వ్యవసాయాదాయమును ఇతరాదాయములతో సంపుటీకరించుట ఉత్తరోత్తర ఆవశ్యకమని యీ కమిటీ సూచించిన సలహా నూతన రాజ్యాంగ విధానములో రాష్ట్రీయప్రభుత్వములును, కేంద్ర ప్రభుత్వమును కలిసి పునరాలోచించి నిర్ణయించవలసిన విషయము. మీదుమిక్కిలి మున్ముందు వ్యవసాయభూముల అమరకపు పద్ధతులు విశేషముగా సంస్కరింపబడుటకు సిద్ధముగానున్న సందర్భములో యీ విషయమైఇదమిత్థమనిఇప్పుడుతొందరపడి సిద్ధాంతీకరించ వలనుపడదు.

గవర్నర్ జనరల్‌తో ముసాయిదా సంఘం సంప్రదింపులు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ఆస్తులకు ముదరాయిచ్చే విషయంలో సలహా తీసుకోవటానికిగాను రాజ్యాంగ ముసాయిదా సంఘంవారు ఈ ప్రొద్దు గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారిగారిని కలుసుకున్నారు

జమీందారులకు తప్ప తక్కిన ఆస్తుల కన్నిటికి ముదరాయివ్వాలని యిదివరకే నిర్ణయం జరిగింది.

జమీందారులకు యివ్వరలసిన ముదరాల మొత్తముల నిర్ణయం సుప్రీంకోర్టు వల్లగాని గవర్నర్ వల్లగాని జరగాలని లాలీ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. అలాజరిగితే, ఈ జమీందారులు అధికారంలోవున్న మంత్రివర్గాల చేతుల్లో వుండటానికి సావకాశంగా వుంటుం దనుకుంటున్నారు.

గవర్నర్ జనరల్‌తో జరుగుతున్న యీ సంప్రదింపులలో పాల్గొనటానికి ప్రధాన మంత్రికూడా వచ్చారు.

మద్రాసుకు హెచ్చు పెట్రోలు

వెన్నపట్నం, ఆగస్టు 17 మద్రాసు ప్రభుత్వం హెచ్చు పెట్రోలు కావలెనని కోరినదానికి ఆ విజ్ఞప్తిని ఆలింతునని కేంద్రమంత్రి గోపాలస్వామి అయ్యంగారు తంతి నిచ్చినట్లు తెలియుచున్నది ఇదివరకు ఇచ్చిన పెట్రోలుకన్న హెచ్చు ఇవ్వగలమని వారు వ్రాసినట్లు తెలియుచున్నది.

అమెరికా-ఇండియా స్నేహసంధి

రాయబారాల దశ

వాషింగ్‌టన్, ఆగస్టు 17: పాకిస్థాన్ భారతదేశములతో మైత్రి, వాణిజ్య సంబంధము సంధులు చేసికొనుటకు జరుగుచున్న రాయబారములు యింకను ప్రారంభదశలో నున్నవని అమెరికన్ విదేశాంగశాఖవారు నేడు ప్రకటించిరి. అమెరికాయందలి సుప్రసిద్ధ అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తలలో నొక్కడగు డా॥ రాబర్ట్ విల్సన్, డ్యూక్ విశ్వవిద్యాలయ పండితుడు, ఢిల్లీ-కరాచీలలో రెండు మాసములుండి ఈ సంధులవివరములను, తయారుచేయవలసిన విదేశాంగశాఖవారు తెలిపిరి.

ఈ సంధులకు సంబంధించిన సంభాషణలు ఒక్క ఇండియా పాకిస్థాన్లలో మాత్రము జరుగుచున్న వి. విదేశాంగశాఖలో అధికారిగానుండి యిట్టి సంధులుచేసికొనుటలో విశేషానుభవము గడించిన డా॥ విల్సన్‌గారు జూలై 29 వ తేదీన ఢిల్లీ వచ్చియుండెను. పాకిస్థాన్ భారతదేశముల యందలి అమెరికన్ రాయబారవర్గముల వారికి ఆతడు తోడ్పడును.

భారతదేశాభివృద్ధికి నూత్న శాస్త్రపరిశోధన

బట్నగర్ వివరణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 16: ఐక్యరాజ్యసమితి విజ్ఞానశాస్త్ర మహాసభకు భారతదేశమునుండి పంపబడిన ప్రతినిధివర్గమునకు నాయకులైన డా॥ యస్. భట్నగరుగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు భారతదేశమునందు గత 2 సంవత్సరములనుండియు, జరిగిన శాస్త్రపరిశోధనాభివృద్ధిని యిట్లు వివరించిరి.

భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించినానాటినుండియు దేశాభివృద్ధికి కావలసిన అనేక విషయములలో శాస్త్రపరిశోధనలను ఇండియా ప్రభుత్వము ప్రోత్సహించుచున్నది. భారతదేశానికి ఎక్కువ ముఖ్యమైనది ఆహారసమస్య. 1951 సం॥ నాటికి దేశము ఆహార విషయములో స్వయంపోషకం కావలెనని ప్రభుత్వము సంకల్పించినది. భియ్యమునకు బదులుగా బంగాళాదుంపలను, గెనుసుగడ్డలను, కర్రపెండలమును వేరుసెనగలను ఉపయోగపరచుటకు ప్రోత్సహించుచున్నది. ఫాక్టరీలు ఎరువులను తయారుచేయుటకు పూనుకొనెను ఒక్క ఫ్యాక్టరీ సాలీనా 35 లోట్ల టన్నుల రసాయనిక ఎరువును తయారుచేయగలదు. పచ్చి ఎరువును విరివిగా యుపయోగింపవలెనని ప్రభుత్వం ప్రచారము చేయుచున్నది. ప్రస్తుతము దేశములో ఉత్పత్తియగుచున్న ఆహార ధాన్యములకంటె నూటికి 10 వంతు హెచ్చుగా ఉత్పత్తి అయితే దేశమునకు పరిపోయిన ఆహారపదార్థములు సమృద్ధిగా సప్లయికాగలవు.

అనేక నదులకు ఆనకట్టలు క్రొత్తగా నిర్మింపబడుచున్నవి. దామోదర వాలీ, ఖాత్రా, మహానది ఆనకట్టలు నీరాకాడ్ తుంగభద్ర మొదలైన ప్రాజక్టులపని జరుగుచున్నది. వీని మూలంగా 250 లక్షల యకరములు క్రొత్తగా పల్లపు సాగులోనికి రాగలవు. పండిత జవహర్‌లాలు నెహ్రూగారి అధ్యక్షతను, వివిధ శాస్త్ర పరిశోధనా శాఖయొకటి వ్యవహరించుచున్నది. యిది ఆయా శాస్త్రపరిశోధనలను సమన్వయించుచుండును.

ఆహారపదార్థముల పరిశోధన కొక పరిశోధనాగారము ఏర్పాటు చేయబడినది. చాలామంది భారతీయ శాస్త్రవేత్తలు అమెరికాలోను యూరోపులోను శిక్షణ పొందుచున్నారు. చాలామంది అమెరికను శాస్త్రవేత్తల యొక్కయు, ప్రవీణుల యొక్కయు సహాయముతో భారత దేశములోని అనేక పరిశోధనాగారములు పని చేయుచున్నవి.

ప్రావిడెంటుఫండు నిల్వల మార్పు

పాకిస్తాన్ భారతదేశముల ఒడంబడిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ప్రావిడెంటు ఫండు నిల్వలను ఒక అధినివేశమునుండి మరియొక అధినివేశమునకు మార్చుకాల పరిమితిని సెప్టెంబరు 30 తేదీవరకు పొడిగింప పాకిస్తాన్ భారతదేశములు అంగీకరించినవని భారతప్రభుత్వ ఆర్థికశాఖవారు నేడు ప్రకటించిరి.

చేమగ్గములమీద నేసిన బట్టవ్యాపారము

కలకత్తా, ఆగస్టు 17. పాకిస్థాన్ భారతదేశములమధ్య చేమగ్గములపై నేసిన బట్ట ఎగుమతి దిగుమతుల విషయమై విచారించుటకు ఉభయదేశముల ప్రతినిధులసభ రేపు కలకత్తాలో ప్రారంభమగును. ఇదివరలో కరాచీలో ఉభయదేశములు గావించుకొనియుండిన ఒడంబడిక అమలును గూర్చి సభవారు చర్చించ దగునని తెలియుచున్నది.

జమీందారీల రద్దు

చట్టముక్రింద నిబంధనలు

మదరాసు, ఆగస్టు 17 | మదరాసు ఎస్టేట్సు (రద్దు రైతువారీగమార్పు) చట్టము సెక్షను 1 (4) కల్ల పంక్రమించిన అధికారమును పురస్కరించుకొని మదరాసు గవర్నరు లోగడ అమలులోనికి వచ్చిన సెక్షనులు 1, 2, 4, 5, 7, 8, 9, 62, 67, 68 మినహా ఈ క్రింది జమీందారీలకు చేరిన అండర్ టెన్యూర్ ఎస్టేట్లలో చట్టములోని తతిమామరతులు 1949 సెప్టెంబరు 7 వ తేదీన అమలులోనికి వచ్చునని నిర్ణయించినట్లు మదరాసుప్రభుత్వం గెజెటులో ప్రకటన చేసినది. కృష్ణాపురంలో 1, వెంకటగిరిలో 185, విజయనగరంలో 20, బొబ్బిలిలో 12, దేవరకోటలో 1 అండర్ టెన్యూర్ ఎస్టేట్లలో చట్టమరతులు అమలులోనికి రాగలవు.

ఎస్టేట్లను స్వాధీనముచేసుకొను అధికారము ఎస్టేటు మేనేజరుకు సంబంధించిన రూల్సుక్రింద జిల్లాకలెక్టరుకు లేక జిల్లా కలెక్టరుచే నియమించబడు రెవిన్యూడివిజనల్ ఆఫీసరు మేనేజరు తహశీల్దార్, ఇండిపెండెంటు డిప్యూటీ తహశీల్దార్‌కు ఇవ్వబడింది.

రైతుగాని, భూస్వామిగాని రైతు వారిపట్టా బాంకుటకు అర్హుడా, కాడా యను విషయమును నిర్ణయించు అధికారము ఎస్టేటు మేనేజరుకు వుండును. అట్టి ఎస్టేటు మేనేజరు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, తహశీల్దార్ లేక డిప్యూటీ తహశీల్దారు అయినవడల ఎస్టేటుపై జ్యూరిస్‌డిక్షనుగల డివిజనుకు చెందిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు తహశీల్దారు డిప్యూటీ తహశీల్దార్ లేక ఈ హోదాగల మేనేజరు వుత్తర్వుపై అప్పీలు వుండును. డిప్యూటీ కలెక్టరు హోదాగల మేనేజరు వుత్తర్వుపై, జిల్లాకలెక్టరుకు, జిల్లా కన్జర్వేటరు హోదాగల మేనేజరు వుత్తర్వుపై రెవిన్యూ బోర్డుకు అప్పీలు వుండును.

ఎస్టేటు మేనేజర్లను నియమించుటలో నూరు రూపాయలలోపు ఉద్యోగులను నియమించు అధికారము కలెక్టరుకు రు 250/-ల లోపు జీతముగల ఉద్యోగులను నియమించు అధికారము రెవిన్యూబోర్డుకు వుండును.

ఏ భూమి విషయములోనైనా 1945 జూలై 1 దరిమిలా స్వాధీనము అంగీకరించబడిన వ్యక్తికి ఆ భూమి విషయమై రైతువారీపట్టా ఇచ్చు అధికారము ఏ భవనము గాని, భూమి గాని సెక్షన్ 18 (6) సబ్‌సెక్షను (1)నుండి (5)ల క్రిందికి వస్తుందా, కాడా యను విషయమును నిర్ణయించు అధికారము, భూమిపై ఏడాదికొక్కమించి ఇవ్వబడిన అధికారములను రద్దుచేయు అధికారము, ప్రతిశేసుకు ఏ సెటిల్‌మెంటు వుత్తర్వు తగినదాయను విషయం నిర్ణయించు అధికారము, లాండ్ రెవిన్యూను ఏ రేటుప్రకారం లెక్కకట్టవలసినది నిర్ణయించు అధికారము రెవిన్యూబోర్డుకు ఇవ్వబడెను.

శాశ్వతమైన లంకభూములుగ నిర్ణయించుట, నీటివనరుల నిర్వహణనిమిత్తం భూస్వాములు ప్రభుత్వముతోగాని, ఇతర ఏ ఎస్టేటుతోగాని బాధ్యత వహించినప్పుడు తీసివేతలో తగ్గింపును నిర్ణయించు అధికారము, షుమారుగ వార్షిక చెనిక్ మొత్తములను నిర్ణయించు అధికారము, చెనిక్ మొత్తమునుమార్చు అధికారముపై డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంటుకి ఇవ్వబడింది.

తీసివేయటానికి రు 100 లకు మించి జీతములేని ఉద్యోగులను ఉద్యోగము నుండి తీసివేయు అధికారము మేనేజరుకు వుండును. అయితే మేనేజరు డిప్యూటీ కలెక్టరు హోదాకు తక్కువ వాడు అయినప్పుడు ఎస్టేటు వున్న డివిజనుకు చెందిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు ఉండును నెలకు రు. 100 లకు మించి రు 250 లలోపు జీతము తీసుకొను ఉద్యోగులను బర్తరపు చేయు అధికారము జిల్లా కలెక్టరు హోదా గల మేనేజరుకు ఇతర కేసులలో జిల్లా కలెక్టరుకు ఇవ్వబడెను. రు 250 లకు మించి జీతము తీసుకొను వారిని తీసివేయు అధికారము రెవిన్యూబోర్డుకివ్వబడెను.

ప్రభుత్వము తరపున చట్టము సెక్షన్ 3 (డి) క్రింద ఎస్టేటును స్వాధీన మొనర్చుకొనుటకు నియమించబడిన ఉద్యోగి ఎస్టేటు పరిపాలనకు అవసరమని తలచిన అకౌంట్లు, రిజిష్టరు, పట్టాలు, ముచ్చిలికాలు, స్టాంపులు, ప్లానులు ఇంకా ఇతర పత్రములు మాత్రము వశపరచుకొనును ఈ ఉద్యోగిపత్రముల జాబితాను భూస్వామిగాని, భూస్వామిచే లిఖితపూర్వకముగ అధికారముపొందిన ప్రతినిధిసమక్షమున వ్రాసి జాబితాకాపీ నొకదానిని భూస్వామికిగాని, వారి ప్రతినిధికిగాని ఇచ్చును. భూస్వామికోరినప్పుడు ఇదివరకు పత్రముల పట్టిపెడు కాపీలను తయారు చేసి వుచితముగ ఇవ్వవలెను.

ఎస్టేటుపరిపాలనకు అవసరమగు పత్రములు భూస్వామి స్వాధీనములోవున్నట్లు పై అధికారి విశ్వసించినప్పుడు అట్టి పత్రములను దాఖలుచేయవలసిందని ఆతనిని కోరవచ్చును. భూస్వామి ఇచ్చిన దాఖలు చేయవలసియుండును

ఘూచౌను ఖాళీ చేసినట్లు చైనా ప్రభుత్వ ప్రకటన

యాంగ్సీ రేవులో బ్రిటిష్ నౌకలు విద్రోహ చర్యలు జరిపినందుకు తీవ్ర అధిక్షేపణ

హాంకాంగు, ఆగస్టు 17: దక్షిణచైనాలోని గొప్పరేవు, ఘూకీన్‌రాష్ట్ర ప్రధాన నగరమూ అయిన ఘూచౌ కమ్యూనిస్టుల వశమైనట్లు జాతీయవాదులు ఒప్పుకున్నారు. అనవసర జనసమ్మర్దాన్ని తప్పించేటందుకు గానూ జాతీయవాదులు ఖాళీచేశారట. అనేకరంగాలలో కమ్యూనిస్టులను ఎదుర్కొనిన జాతీయవాదులు చేయడానికి వారు క్రొత్త పథకం తయారుచేస్తున్నారట.

చైనాజాతీయ ప్రభుత్వం చైనారేవులన్నీ మూసిందనీ, ఆ రేవులకు ఏ నౌకలూ వెళ్ళరాదనీ, వెళ్లితే నౌకలువడిపేవారు తీవ్రంగా శిక్షించబడి నౌకలుస్వాధీనం చేసుకోబడతవనీ తాయివాను (ఫార్మోజా) నుంచి ఉత్తరువు నేటిరాత్రి ప్రకటించబడింది.

గతరాత్రి కాంటనుకు ఘూచౌ పతన వార్తరాగానే కర్ఫ్యూ ఉత్తరువు తీయబడింది.

హూనాను రాష్ట్రంలోని కియాంగ్-సియాంగ్ కమ్యూనిస్టు నాయకుడైన మావ్‌సేటుంగు జన్మస్థానం దీనిని కమ్యూనిస్టు లాక్రమించారు. వీరు షేలింగ్ అనే మరొక పట్టణంకూడా ఆక్రమించారు. వాయవ్య చైనాలో కమ్యూనిస్టుసేనలు పింగీ, పింగ్యువాన్‌లనద్దకు చేరినవి.

హాంకాంగులోని చైనా జాతీయవిమాన సంస్థవారి కార్యాలయాలను హాంకాంగు ప్రభుత్వము వశపరచుకొన్నారు. రాయలు విమానశాఖ వారికి వారి సామగ్రికి విమాన కేంద్రంలోనికిపోటు చాలలేదట. ప్రమాదం కలిగితే హాంకాంగు రక్షణకు ఇదిఆత్యవసరమనీ, విమానసంస్థవారు తమపని సాగించడానికి అభ్యంతరంలేదనీ ప్రకటించబడింది.

యాంగ్సీ నదీ ముఖాన ఇటీవల బ్రిటిషు యుద్ధ నౌకలు చేసిన విద్రోహక చర్యలనుగురించి చైనా ప్రభుత్వం వారు చైనాలోని బ్రిటిషు రాయబారి వద్ద తీవ్రమైన అధిక్షేపణ తెలిపి అట్టి చర్యలు ఇకముందు జరగరాదన్నారు. జూలై 31 రాత్రి యాంగ్సీ నుండి ఎమిధిస్టు పారిపోయినప్పుడు చైనా నౌకలు "కంకార్డు" అనే బ్రిటిషు యుద్ధ నౌక యాంగ్సీ నదీ ముఖం నుంచి ఎగువకు పోయే ప్రయత్నాలో ఉండగా పట్టుకొన్నారట. "కంకార్డు" లంగరు దింపి నట్టే దింపి, మళ్లీ లంగరు ఎత్తి చైనా ప్రభుత్వం అనుమతి లేకుండా అతివేగంగా యాంగ్సీ గుండాపోయిందట.

మదరాసు రెండో ఆర్డినెన్సు

మదరాసు, ఆగస్టు 17 | మదరాసు గవర్నరుగారు 1949 సం॥ రెండవ ఆర్డినెన్సు నేడు ప్రకటించిరి మదరాసు చట్టాలలో సందేహాలు నివారణ ఆర్డినెన్సు, అని దీనికి పేరు. ఈ దిసవచట్టాలను. వాటిప్రక్కన పేర్కొనబడిన తేదీనుండి అమలు జరిగినట్లు యీ శాసనం ప్రకటించు చున్నది మదరాసు అత్యావసర వస్తు సేకరణ చట్టం 1946—1 అక్టో 1948.

మదరాసు గృహవసతుల అద్దె, కంట్రోలు చట్టం 1946—1 అక్టో 1948

మదరాసు రయితులు కౌలుదారుల రక్షణచట్టము 1946—8 అక్టో 1948.

మదరాసు ప్రయివేటు అడవులరక్షణ చట్టము 1946—3 డిశంబరు 1948,

ఈ చట్టాలు ఆయా తేదీలనుండి యీ ఆర్డినెన్సు ఉండునంతకాలం అమలునందుండును.

మదరాసు మద్యనిషేధ చట్టసవరణ చట్టం 1948, ఆ యేడు అక్టోబరు 1 నుండి అమలునకు వచ్చినది. అది యీ ఆర్డినెన్సు అమలునందుండునంతకాలం అమలునందుండును. అందలి 3 సెక్షను 1-10-48 తేదీ నుండి అమలు జరిగిన ట్లెంచబడును.

4 అత్యావసర వస్తువుల కంట్రోలు చట్టము-1946 1949 1 వ ఆక్టుద్వారా సవరింపబడినది సవరణచట్టం చెప్పే తేదీకు 1946 సం॥పు చట్టం అమలులో లేదను కారణమున సదరు సవరణచట్టం ప్రకారం చేసిన దస్కీలను ఎగ్గొట్టు ఆక్షేపించదరాదు.

పైన పేర్కొనబడిన వాల్లు చట్టాల ప్రకారం అధికారులు యీ ఆర్డినెన్సు అమలు జరుగుటకుపూర్వం చర్యలు తీసికొన్నచో, చట్టము లపుడు అమలునందు లేవన్న కారణమున ఆక్షేపించరాదు.

1937 మద్యనిషేధ చట్టం 17 వ ప్రకారం జరిగిన చర్యలు 48 వ సవరణ చట్టం 3 వ సెక్షను అమలునందు లేదను కారణమునక్రమంగద్ధములనివాదించరాదు.

శాసనసభ సమావేశమయి యుండనందున గవర్నరుజనరలు అనుమతితో గవర్నరుగారు యీ ఆర్డినెన్సు ప్రకటించినట్లు తెలపబడెను.

ఓడిపోయిన జాతీయ సేనలకు మావ్ ఉత్తరువు

హాంకాంగు, ఆగస్టు 17: చాంగ్‌సా వద్ద కమ్యూనిస్టులచేతిలో ఓడిపోయిన జాతీయ సేనలకూ సైనికాధికారులకూ, త్వరలో సేకమ్యూనిస్టుల సేనలలో చేరిపోవడానికి సిద్ధంగా ఉండమని కమ్యూనిస్టు నాయకుడు మావ్ సే టుంగు సర్వసేనాని జనరలు చూ టేగార్లు ఉత్తరువు చేశారు నిన్న తంతి పంపారని కమ్యూనిస్టు పీపింగు రేడియో నేడు ప్రకటించింది.

స్వతంత్రభారత దేశాభ్యుదయం

బాల్టిమోర్ "సన్" ప్రశంస

బాల్టిమోర్, (మేరిలాండ్) ఆగస్టు 17: ఇండియా పాకిస్థాన్లు విడివిడిగా నిలువగలవు విషయమై సందేహములు కలిగిచ్చినవారికి యింతవరకు ఈ రెండుదేశములు సాధించిన మహాకార్యములు విస్మయజనకముగా నుండునని బాల్టిమోరుసన్ నేడు సంపాదకీయ వ్యాసములో వ్రాసెను. తమ క్రిందనున్న శిశువులన్నిటికంటె సౌభాగ్యవంతమైన దేశముపై బ్రిటను పిచ్చికూడుగా అధికారము వదులుకొన్నప్పటి స్వప్రతిపత్తిని బాధ్యతను నిర్వహింపగల రాజకీయ విజ్ఞానము భారతీయులకు కలదాయని పత్రిక సందేహించినది. పత్రిక జ్ఞాపకము చేయుచున్నది. స్వాతంత్ర్యము చేకూరిన తరువాత మొదటిమాసములో ఈ సంశయములు, భారత పాకిస్థాన్లలో అరాజక పోకడలును జోస్యులు నిజమైనట్లు కనబడెను గాని త్వరలోనే అల్లరులు అణచివేయబడెనని, ఈ రెండుదేశములలో శాంతి నెలకొనెనని పత్రిక వ్రాయుచున్నది.

భారతదేశము సాధించిన మహాకార్యములలో అస్పృశ్యతా నిర్మూలనము జమీందారీల, జాగీర్దారులరద్దు, ఆహారోత్పత్తి స్వయంసమృద్ధికై కృషి ప్రారంభము వివిధ పునర్నిర్మాణ పథకములు ముఖ్యమైనవని పత్రిక చెప్పుచున్నది. ఇదివరలో బ్రిటిషువై ప్రబలియుండిన ద్వేషమును మరచి భారతదేశము కామన్‌వెల్తులో సంతోషముగ నుట ఎన్నదగిన మహాకార్యమనుచున్నది.

రెండు దేశములు అభివృద్ధికై గొప్ప పథకములు చేసియున్నవని ఇవి అర్థిపడుటకు అనేక ఆటంకము లున్నప్పటికి బ్రాతృత్వము బ్రిటిష్ ఇండియానుండిన ప్రాంతములో శాంతి నెలకొనుట చేత యేదైనను సాధ్యము కావచ్చునని చెప్పుచున్నది.

"మంత్రి వర్గవ్యయం తగ్గించుకోవాలి"

ఖజానా మంత్రి ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఆగస్టు 17. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిలో నున్న కారణంగా, మంత్రి వర్గ శాఖలన్నీ వ్యయాన్ని వీలైనంత తగ్గించి వేసుకోవాలని ఖజానా శాఖ తక్కిన మంత్రివర్గాల కన్నిటికి ఉత్తరువులు జారీ చేసారు.

మంత్రులపైఆరోపణలు

చెన్నపట్నం, ఆగస్టు 18 | మదరాసు మంత్రులపై ఉన్న ఆరోపణలకు సంబంధించిన పత్రములను నేడు పోస్టుపెండ్ కార్తి ప్రధానిగదిలో శ్రీయుత ప్రకాశంగారు, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు పరిశీలించుచున్నారు. వేళ పెలవుదినమైనను ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారు కూడా హాజరైయున్నారు.

ఆంధ్రరాష్ట్ర రాయబారం

మదరాసు, ఆగస్టు 18: పన్ ఎస్. వి. రామమూర్తిగారు లేపుదయం ఢిల్లీకి ప్రయాణమయ్యెదరు. ఆంధ్రరాష్ట్ర రాయబారవర్గం దాఖలుచేయవున్న విన్నపం లేపు రాత్రి రంగారావుగారి యింట సభ్యులంతా చేరి పరిశీలించి అవసరమైతే చిన్నమార్పులు చేసి, 20 తే. దాఖలుచేయుదురని వారు తెల్పుచున్నారు. సామి వెంకటాచలం చెట్టిగారిబదులు, డా॥ కె. వి. స్వామిగారు వెళ్లుచున్నారు. రాయబారవర్గం సభ్యులలో యీ మార్పుతప్ప యింకేమి లేదని తెలియుచున్నది.

కృష్ణా జిల్లాలో సువరం గ్రామము కనుమోలు పబ్లిజస్ట్రారు ఆఫీసునుండి గన్నవరం ఆఫీసుకి మార్చబడెను.

'వచ్చే మే నెలలోగా కాశ్మీర్‌లో జనవాక్యనిర్ధారణ సాధ్యపడదు'

ఉభయాధినివేశాలమధ్యా ముందు సంధికుదరాలని నిమిట్జ్ ప్రకటన

సెప్టెంబరులో భారతదేశానికి ప్రయాణోద్దేశ్యం

లేక్‌సక్సెస్, ఆగస్టు 17: ఐక్యరాజ్యసమితి కాశ్మీరంలో జనవాక్య నిర్ధారణాధికారిగా నియమించిన అడ్మిరల్ నిమిట్జ్, రెండు వారాలలోగా ఇండియా పాకిస్థానుల మధ్య సంధి జరిగితే సెప్టెంబరు ప్రారంభంలో కాశ్మీరానికి పోనున్నాడని అమెరికా వార్తాప్రచార సంఘం ద్వారా తెలుస్తోంది.

యార్కుషైమ్సు విలేఖరితో మాట్లాడుతూ అడ్మిరల్ నిమిట్జ్ ముందు నెలలో ఇండియా పాకిస్థానులు న్యూఢిల్లీలో కాశ్మీర్ విషయంలో సంధిసంప్రతింపులు జరపబోతున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదనీ, ఈ నెలాఖరులోగా సంధి జరగగలదని ఆశిస్తున్నానని అన్నారు.

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ అడ్మిరల్ నిమిట్జ్‌ను కాశ్మీరంలో జనవాక్య నిర్ధారణాధికారిగా నియమించారు. "సంధి మరతులలో అంగీకారం కుదిరితే జనవాక్యనిర్ధారణ ఏవిధంగా జరగాలో నిర్ణయించడం ఒక్కటే తరవాయి" అని నిమిట్జ్ అన్నారు.

అడ్మిరల్ నిమిట్జ్‌కు ఉన్న అధికారం ప్రకారం ఆయనకు జనవాక్య నిర్ధారణకు కావలసిన అవకాశాలన్నీ కల్పిస్తారు. అయితే ఆయనతో కూడా 25 గురు అధికారులనే వెంటబెట్టుకుని వెడతారు. ఇంకా ఆయనతో లేక్‌సక్సెసు నుంచి కొందరు అంగరక్షకులు కూడా బయలుదేరుతున్నారు. వీరు రహస్యపత్రాలను చాలా జాగ్రత్తగా సంరక్షిస్తూ ఉంటారు.

అడ్మిరల్ నిమిట్ కాశ్మీర్ విషయం వివరిస్తూ ఐక్యరాజ్యసమితి నియమించిన కాశ్మీర్ సంఘం కాశ్మీరంలో యుద్ధవిరమణ సాధించగలిగినదనీ ఈ సంఘం కాశ్మీరంలో 60 మంది యుద్ధపర్యవేక్షకులను నియమించినదనీ, వారు యుద్ధవిరమణకు అత్యద్భుతంగా సహాయపడ్డారనీ, వీరితోడ్పాటు జనవాక్య నిర్ధారణకూడా సహాయపడగలదనీ అన్నారు.

అడ్మిరల్ నిమిట్జ్ కాశ్మీరంలో చేయవలసిన మొట్టమొదటిపని కాశ్మీరంలో వోటరులజాబితా తయారుచెయ్యడం. కాశ్మీరంలో రైలుదార్లు లేవు. 40 లక్షలకుపైగా జనాభా ఉన్నారు. ఇంకా పెద్దచిక్కు ఏమిటంటే నిరుటి సంవత్సరం యుద్ధసమయంలో ఇండియాకు పాకిస్థాన్‌కు దరిదరిగా అయిదులక్షలమంది జనం పారిపోయారు. టైమ్సు విలేఖరి కథనం ప్రకారం ఇంకా పెద్దచిక్కు ఒకటి ఉన్నట్లు కనిపిస్తుంది. అసలు కాశ్మీరంలో ఎప్పుడూ ఎన్నికలే జరగలేదు. సమితి జనవాక్యనిర్ధారణసంఘం హిందూ మహమ్మదీయుల భాషలైన హిందీఉర్దూ భాషలలోగాని లేక ఏడెనిమిది ప్రాంతీయ భాషలలోగాని జనసామాన్యంతో ఇండియా పాకిస్థానులలో దేనితో చేరగోరుతున్నారో నిర్ణయించ వలిసిందని చెప్పవలసి ఉంటుంది.

ఇండియా పాకిస్థానులమధ్య సంధిజరిగినా కాశ్మీరంలో మే నెలదాకా హిమపాత ఉండడంచేత ఆ తరువాతగాని జనవాక్య నిర్ధారణ చెయ్యడానికి వీల్లేదని అడ్మిరల్ నిమిట్జు అన్నాడట.

ఈలోగా కొన్ని నెలలబాటు ప్రతి గ్రామంలోను వోటరుల జాబితాలు తయారుచెయ్యవలసి ఉంటుందనీ, ఆ తరువాత ఇండియా పాకిస్థానులు ఎవరికైనా వోటరులు కాదంటే వారిపేరులు తీసివెయ్యవలసి ఉంటుందనీ అడ్మిరల్ నిమిట్జ్ చెప్పారు. బహుశః స్త్రీలకు, వోటు లుండవచ్చునని కూడా ఆయన అన్నారు.

అడ్మిరల్ నిమిట్జ్ 2,800 వందల పోలింగుస్టేషనులు లుంటాయనీ, వాటిలో ఇండియా పాకిస్థానుల ప్రతినిధులు లుంటారనీ అన్నారు. అయితే ఈ విషయాల్లో లంతిమనిర్ణయం జనవాక్య నిర్ణాయకసంఘానిదేనట.

అడ్మిరల్ నిమిట్జ్‌కు తనకింద పని చెయ్యడానికి మూడు వేలమంది కావాలట. వీరు ఇండియా పాకిస్థాన్ కాశ్మీర్ పౌరులు కాకపోవడం మంచిదని అడ్మిరల్ నిమిట్జ్ అభిప్రాయము. ఇంకా ఆయన ఈ విషయంలో ఏ నిశ్చయానికీ రాకపోయినా అమెరికా సైనికులు దీనికి తోడ్పడితే బాగుంటుందని ఆయన అభిప్రాయము.

ఐక్యరాజ్యసమితి కాశ్మీరంలో చేయించిన యుద్ధవిరమణం దానికొక బ్రహ్మాండమైన విజయమని అనుకుంటున్నారని టైమ్సు విలేఖరి వ్రాశాడు.

అడ్మిరల్ నిమిట్జ్ కాశ్మీర్ జనవాక్య నిర్ధారణకు 70 లక్షల డాలర్లు మొదలుకొని 90 లక్షల డాలర్ల దాకా పట్టవచ్చుననీ, ఈ అంచనా ఉభయ ప్రభుత్వాల సహకారాన్నిబట్టి కొంచెం ఎక్కువగానో తక్కువగానో కావచ్చుననీ; 40 కోట్ల ఇండియా పాకిస్థానుల ప్రజలను యుద్ధంలోనికి దింపడం దృష్ట్యా ఇది చాలా తక్కువ ఖర్చేననీ అన్నారు.

అవాంఛితులైన విదేశీయులపై ఆంక్ష

ట్రూమన్ శాసనం

వాషింగ్టన్, ఆగస్టు 17: అమెరికా కాంతిప్రయోజనాలకు భంగకరమని తోచేపక్షంలో, అట్టి విదేశీయులను దేశంలోకి రాకుండా ఆరికట్టేటందుకు న్యాయశాఖాధ్యక్షుడికు అధికారమిస్తూ ట్రూమన్ అధ్యక్షుడు ఈ శాసనాన్ని ప్రకటించారు.

"ప్రపంచ ఆహార నిధి స్థాపించాలి:"

ఇదే ఉత్తమ మార్గమని బాయిడ్ ఆర్ సలహా

కోపెన్‌హేగన్, ఆగస్టు ... అంతర్జాతీయ ఆహార పరపతి సంఘాన్నొకదాన్ని, ప్రపంచ దేశాలన్నీ కలసి వెంటనే స్థాపించాలి. అలా జరిగితే యే దేశమూ క్షామంతో బాధపడవలసిన పనిలేదు." అని అంతర్జాతీయ ఆహారసంఘం మాజీ డైరెక్టర్ జనరల్ లార్డ్ జాన్ బాయిడ్‌ఓర్ ఈ వేళ ఇక్కడ జరిగిన అంతర్జాతీయ మహిళా మహాసభలో ప్రసంగించారు.

ప్రస్తుతం అమెరికాలో ఆహారధాన్యాలు విపరీతంగా మిగిలిపోయి వుంటున్నాయ్. వీటిని విడుదల చేయటానికి మార్గమేదీ కనుపించటంలేదు. ప్రపంచ పరిధిని ఆహారధాన్యాల ధరలను నిర్నీతం చెయ్యాలి. ఇలాంటి అంతర్జాతీయ ఆహారపరపతి సంఘంలో రాజకీయదృక్పథాలవైవిధ్యాలతో ఎట్టి సంబంధమూ లేకుండా, అన్ని దేశాలూ పాల్గొనటానికి సావకాశముంది.

'శాస్త్ర విజ్ఞానం ఈనాడు రాజకీయ పరిజ్ఞానంకంటే 20 సంవత్సరాలముందుకు నడచివుంది. దేశాలన్నీ సహకరించితే ఈ కార్యాన్ని తేలికగా సాధించవచ్చు' నన్నారు.

ఆస్ట్రేలియన్ పారిశ్రామిక వేత్త అభిప్రాయం

లేక్‌సక్సెస్, ఆగస్టు 17: ప్రపంచంలో ఆహారకొరత యేర్పడటానికి కారణం భూమి లేకపోవటం కాదు. కార్మిక శక్తి లోపం. ధాన్యం ధరలను పెంచినట్లయితే ఈ పరిస్థితిని చక్కదిద్దవచ్చును. అని సుప్రసిద్ధ ఆస్ట్రేలియన్ పారిశ్రామిక వేత్త డాక్టర్ కొలిన్ క్లార్క్ ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి శాస్త్ర విజ్ఞాన మండలి తాలూకు సహజసంపదల వినిమయ సంఘం సమావేశంలో ప్రసంగించుతూ ఆయన ఇలా అన్నారు.

మానవుడు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ప్రయోగించటం నేర్చుకున్నాడు. ప్రపంచానికి కావలసిన ఆహారపదార్థాల సన్నటిని సృష్టించుకోవటానికి సావకాశంవుంది. ప్రపంచజనాభా సంవత్సరానికి నూటికి 1 వంతున పెరుగుతున్నారు. ఆహారధాన్యాల ఉత్పత్తినూటికి 1½ చొప్పున తేలికగా పెంచవచ్చును. అయితే గ్రామీణ ప్రాంతాలన్నిటిలోనూ బలమైన కార్మిక శక్తిని నిర్మించవలసి వుంటుంది. సర్వత్రా వ్యవసాయ కార్మికులు భూములను వదిలేసి నగరప్రాంతాలకు పరుగెత్తుతున్నారు. పూర్వం ఈ జనానికి మనం యెంత హీనమైన కూలి యిచ్చినా గ్రామీణ ప్రాంతాలలోనే భూములను కనుపెట్టుకుపడివుండి పంటలు పండించి దేశానికంతకూ తిండి పెడుతూవున్నారు. ఇప్పుడు నగరప్రాంతాల ప్రజలతో పాటు సౌఖ్యంగా బ్రతకటానికి తగిన ఆర్థికావకాశాలేవీ కనుపించక ఈ పద్ధతిమీదతిరుగుబాటుగా తాముకూడా నగరప్రాంతాలకు చేరుతున్నారు.

అందుచేత యిప్పుడు అనుసరించవలసిన కార్యక్రమ మేమంటే రైతుకు లాభదాయకంగా వుంటేట్లు పారిశ్రామిక వస్తువులస్థాయికి ధాన్యం ధరలను పెంచాలి. ఆ పెరుగుదల భాగా పెద్దపరిమితిలో వుండాలి. 1960 సంవత్సరం వచ్చేటప్పటికి వ్యావసాయికోత్పత్తుల ధరలు ఇప్పుడున్న ధరలమీద నూటికి 70 వంతులు పెరగాలి

ప్రస్తుతం ఆహారధాన్యాలూ పారిశ్రామిక ముడిపదార్థాలూ కూడా బయట నుంచి తెప్పించుకుంటున్న దేశాలు అంటే బ్రిటన్, ఫ్రాన్స్ మొదలైన దేశాలు మరీ చిక్కుబడుతున్నాయ్. అక్కడకూడా జీవనస్థాయిని పెరగకుండా అరికట్ట గలగటం అసంభవం.

గవర్నర్ జనరల్‌కు ప్రత్యేకాధికారం

(1వ పేజీ తరువాయి)

లను అయినాసరే సవరిస్తూ ఒకే బిల్లు ప్రవేశపెట్టగల సావకాశం తనకు వున్నదని అన్నారు. ఈ విమర్శకులు 1935 చట్టాన్ని సరిగ్గా పరిశీలించివున్న పక్షంలో (1-ఎ) ను గూర్చిన అనుమానం వారికి వుండేదికాదని, వారు పరిష్కృతంకాని పాత చట్టాన్ని చూడటంవల్ల ఈ దోషం ఏర్పడిందని అన్నారు. కాగా ఈ బిల్లును ప్రవేశపెట్టగలందులకు అవసరమైన అనుమతి తాను పరిమత్తు ఉపాధ్యక్షునివద్ద పొందివున్నానని ప్రత్యుత్తరం ఇచ్చారు.

తరువాత అయ్యంగారు బిల్లుయొక్క ప్రయోజనాన్ని వివరించారు. శరణార్థుల ఆస్తుల విషయంలో ఇండియా పాకిస్థాన్ మధ్య జరిగిన సంభాషణల వివరాలను పేర్కొని, వీటి విషయంలో పూర్వం ఏమి చెయ్యాలన్నా రాష్ట్రప్రభుత్వాలకు మాత్రమే అధికారం ఉండేదనీ, అందువల్ల రాష్ట్రాలకు రాష్ట్రాలకు, సంస్థానాలకు సంస్థానాలకు, కేంద్రపాలిత ప్రాంతాల విషయంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం కొన్నికొన్ని ఆర్డినెన్సులను జారీ చేసివున్నాయనీ, యథార్థానికి ఈ ఆస్తుల విషయం ఒకే విధమైన పద్ధతిని అనుసరించవలసి వుంటుంది కాబట్టి, ఇట్లా బహుధా చట్టాలను చేయడంవల్ల కొంత ఇబ్బంది కల్గుతున్నదనీ, అందువల్ల రాష్ట్ర శాసన సభలద్వారా ఆ అధికారాన్ని ఒక విధంగా అదివరకే కేంద్రప్రభుత్వం గ్రహించి వున్నదనీ చెప్పారు.

ఈ ఆస్తుల విషయంలో పాకిస్థాన్ కేంద్రప్రభుత్వమే సర్వంగా వ్యవహరిస్తున్నది. అందువల్ల ఇచ్చటగూడా అట్లా చేయడమే యోగ్యంగా కనపడిన కారణముగా బిల్లు అవసరమైంది. ఈ కారణాలవల్ల శరణార్థుల ఆస్తులకు సంబంధించిన అజ్మాయిషీ యాజమాన్యం, అమ్మకం మొదలైన విషయాలను గూడా కేంద్రశాసనాంశాలలో చేర్చడం యోగ్యమని నిర్ణయించాము. అందువల్ల 1935 ఇండియా చట్టంలోని 6వ సెక్షనుకు సంబంధించిన (1-వ) సబ్ సెక్షనుకు ఆస్తులకు సంబంధించి మేనేజ్‌మెంటు వ్యవహారమున్నూ, శరణార్థులకు ప్రభుత్వం చేయగల పునరావాస, పునరుద్ధరణ సహాయాలున్నూ రెండు అదనపు అంశాలుగా చేర్చాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది అని అయ్యంగారు అన్నారు.

ఇంతవరకు ఇది బిల్లులో ఒకభాగం మాత్రమే. రెండోభాగం రాష్ట్రశాసన సభలు, వాటివ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని సర్వయా గవర్నర్ జనరల్‌కు దత్తం చేయడానికి ఉద్దేశింపబడింది. దీన్ని 1935 ఇండియా చట్టంలోని 291 సెక్షనులో కొత్త నిబంధన క్రింద చేర్చాలని ఈ బిల్లు కోరుతున్నది.

తన బిల్లులోని ఈ అంశాన్ని వివరిస్తూ శ్రీ అయ్యంగారు ఈలా అన్నారు. ఈ బిల్లులోని ఈ అంశాన్ని చట్టంలో చేరుస్తున్నంత మాత్రంచేత ఏరాష్ట్రంలోనైనా సరే ఎన్నికలు జరగవచ్చుననే అపోహకు తావు నీయరాదు. కొత్తరాజ్యాంగం అమలులోకి వచ్చేటప్పటికి ఎట్లాలేదన్నా ఇంకా నాలుగైదు నెలలు పడుతుంది. ఈ వ్యవధిలో ఏ రాష్ట్రంలో గాని, లేకపోతే కొన్ని రాష్ట్రాలలో గాని ఒకవిధమైన విపరీత పరిస్థితి ఏర్పడి, దాన్ని ఎన్నికలద్వారా తప్ప ఇంకోమార్గంలో పరిష్కరించగల సావకాశం కల్గకపోవచ్చును. అటువంటి పరిస్థితి ఏర్పడిన పక్షంలో మనం ఎన్నికలు జరపడానికి సిద్ధంగా వుండాలి. కనుకనే గవర్నర్ జనరల్‌కు ఇటువంటి అధికారం ఇవ్వాలని ఈ బిల్లు కోరుతున్నది.

ఇప్పుడు తూర్పుపంజాబు, పశ్చిమ బెంగాలువంటి రాష్ట్రాలు వున్నాయి. ఆ రాష్ట్రాలలో చాలామంది శరణార్థులు స్థిరనివాసాలు ఏర్పరుచుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయా అంటే, వారికి అందులో పాల్గొనే సావకాశం లేకుండాచేయడం బాగుండదు వారిని కూడా ఓటర్ల జాబితాలలో చేర్చాలి. దానితో కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేయవలసిన అవసరం కల్గుతున్నది. ఇటాగా తిక్కిన కామాటంఅంశాముందుకు వస్తుంది. వీటి వన్నింటిని సవ్యంగా సర్దుబాటు చేయడానికే ఈబిల్లును ప్రవేశపెట్టడంజరుగుతున్నది.

తరువాత బిల్లుమీద చర్చజరిగింది. చర్చ ప్రారంభంలోనే డా॥ పంజాబ్‌రావు దేశముఖ్, పోకర్ సాహెబ్‌లు తమ సవరణలతో ముందుకువచ్చారు. డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ బిల్లును 17 మంది సభ్యులతోకూడిన ఒక సెలెక్టుకమిటీకి పంపాలన్నారు. పోకర్ సాహెబ్ బిల్లును ప్రజాభిప్రాయానికి వదలాలని కోరారు. అధ్యక్షులు ఈ సవరణను త్రోసిపారవేయగా, ఆయన దేశముఖ్ సవరణవంటి సవరణనే ఇంకోదాన్ని తీసుకువచ్చారు.

ఈ సవరణలను ప్రవేశపెడుతూ ఈ ఇద్దరు ఈ బిల్లును, బిల్లు ఉద్దేశాలను తీవ్రంగా విమర్శించారు. ఎలాగన పట్టుకోడానికి ఇల్లు మతగలలెడుతున్నట్టుగా ఈ బిల్లు ఉన్నదని పోకర్ సాహెబ్ అన్నారు. బ్రిటిష్ శాసనగూడా చేయనిపనిని ఈ పరిమత్తు చేయాలని కోరడం అసమంజసంగా వున్నదని డా॥ దేశముఖ్ అన్నారు.

ఈ బిల్లును తీవ్రంగా విమర్శించిన వారిలో శ్రీ కామత్, ప్రొఫెసర్ కే. టి. షాలు ముఖ్యులు. ఈ బిల్లులో 4, 5, సెక్షనులను శ్రీ కామత్ తీవ్రంగా నిరసించారు. అధికారంలో వున్నవారు రాజ్యాంగ పరిమత్తును వామనూత్రంగా గౌరవిస్తున్నారనీ, వారు చెప్పినట్లల్లా పరిమత్తు ఆడుతూవుండాలని వారి భావంగా కనబడుతున్నదనీ అన్నారు. గవర్నర్ జనరల్‌కు రాష్ట్రశాసన సభలను మార్చగల అధికారాన్ని దత్తంచేస్తున్న ఈ బిల్లు నవభారత రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధంగా వున్నదన్నారు.

ప్రొఫెసర్ షా ఈ బిల్లును విమర్శిస్తూ ఇది రాజ్యాంగ విషయకంగా అసంబద్ధంగా వున్నదని అన్నారు, శాసనసభల అధికారాన్ని రూపుమాపి, దానిస్థానే గవర్నర్ జనరల్ అనే ఒకరాజును సర్వాధికారాలతోను ప్రతిష్ఠించాలని ఈ బిల్లు చూస్తున్నదనికూడా ఆయన అన్నారు. అందులోను గవర్నర్ జనరల్ ఎప్పుడైనా సరే వ్యవహరించవచ్చును అని బిల్లులో వున్నమాటలు సరిగ్గా అర్థంకాకుండా వున్నాయని విమర్శనకు దిగగా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ కలుగజేసుకొని, ఆమాటలను వాడినంతమాత్రంచేత భయపడవలసిన అవసరం ఏమీలేదని, 1935 ఇండియాచట్టం 1950 జనవరి 26 తో రద్దయి, దానిస్థానే భారతరాజ్యాంగం అమలులోకి వస్తుందని అందరికి తెలిసిన విషయమేనని, అందువల్ల గవర్నర్ జనరల్‌కు ఈ అధికారం ఆయామధ్య వ్యవధిలోమాత్రమే వుంటుందని స్పష్టంచేశారు.

పోతే బిల్లును బలపరిచిన వాళ్ళలో డా॥ అంబేద్కర్ ముఖ్యులు. ఈ బిల్లును సమర్థిస్తూ ఇచ్చిన గంభీరోపన్యాసంలో ఈ బిల్లుయొక్క ప్రయోజనాన్ని అంతటా అపార్థం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. 1935 ఇండియా చట్టంలో 291 వ సెక్షనులో ఇటువంటి అధికారాలను వినియోగించుకోగల అధికారం మంత్రివర్గ సమావృతుడైన సార్వభౌమునికి వున్నట్టుగా వుంటం కించబడివుంది. ఇప్పుడు ఈ బిల్లుల్ల మనం ఆ అధికారాన్ని గవర్నర్ జనరల్ పరం చేస్తున్నామని ఆయన అన్నారు. అదీకాకుండా ఈ బిల్లులోని 6వ అంశంలో చెప్పబడివున్న అంశాలన్నీగూడా చట్టంలోని 291 వ సెక్షనులో వుండనే వున్నాయి. అందువల్ల ఈ బిల్లు ఏదో తీవ్రమైన మార్పులను ఉద్దేశిస్తున్నదని భావించడంగూడా పొరపాటేనని ఆయన ఉద్ఘాటించారు.

కొంతమంది ఈ బిల్లును ప్రవేశపెట్టడంలో ఏదో రాజకీయ ప్రయోజనాన్ని సాధించాలనే ఉద్దేశంవున్నట్లు భావిస్తున్నట్లుగూడా కనపడుతున్నదని, అటువంటివారికి తాను అటువంటి ఉద్దేశం ఇందులో ఎంతమాత్రంలేదని, 1935 ఇండియాచట్టాన్ని పరిష్కరించిన సందర్భంలో చేసిన పొరపాటును సర్దుబాటు చేయడానికే ఈ బిల్లు ఉద్దేశింపబడిందని డా॥ అంబేద్కర్ స్పష్టంచేశారు 1935 ఇండియాచట్టాన్ని పరిష్కరించినప్పుడు సార్వభౌముని పంగాలున్ను, అధికారాలను పొరపాటున రాష్ట్రశాసనసభల పరం చేయడం జరిగింది. నిజానికి ఆ అధికారాలు గవర్నర్ జనరల్‌పరం చేయవలసివుంది. ఇప్పుడు ఆ పొరపాటును సర్దుబాటు చేసుకుంటున్నామని ఆయన అన్నారు.

కాని రాష్ట్రశాసనసభల నిర్మాణాన్ని మార్చే విషయానికో మాత్రం ఈ బిల్లు కొత్త అధికారాన్ని గవర్నర్ జనరల్‌కు ఇస్తున్నమాట నిజమేనని, దేశవిభజన మూలంగా ఏర్పడిన ఒకానొక పరిస్థితివల్ల ఇట్లా చేయవలసి వచ్చిందని, అంశకాని ఇందులో రాజకీయంగా ఏదో ఘనపేక్ష వాంఛించి మాత్రం ఈ మార్పును చేయలేదని డా॥ అంబేద్కర్ స్పష్టం చేశారు.

బిల్లులోని రెండోభాగాన్ని రెండోసారిగా పరిమత్తు సమాలోచనకు పూనుకొన్న సందర్భంలో పయ్యాడ్ అమీరుద్దీన్ ఒక సవరణను, డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ మరొక సవరణను ప్రతిపాదించారు. రాష్ట్రీయ శాసనసభల విషయంలో గవర్నర్ జనరల్ ఎటువంటి వుత్తరువును జారీ చేసినా, అది జారీ అయిన తేదీలగాయతు రెండు నెలలలోగా పార్లమెంటు ఆమోదాన్ని పొందాలని పయ్యాడ్ అమీరుద్దీన్ తన సవరణలో సూచించారు. ఈ సెక్షను క్రింద గవర్నర్ జనరల్ జారీచేసే అన్ని ఉత్తర్వులను పార్లమెంటు ముందుకు తీసుకురావాలని డా॥ దేశముఖ్ తన సవరణలో కోరారు.

చర్చకు సమాధానమిస్తూ శ్రీ గోపాలస్వామి అయ్యంగారు సభ్యులు చేసిన కొన్నికొన్ని విమర్శనములు అతిశయోక్తులుగా వున్నాయని అన్నారు. ఈ బిల్లు ద్వారా ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజాస్వామ్యేతరమైన మార్గంలో నిరంకుశాధికారాన్ని ఒకవ్యక్తి పరం చేస్తున్నదని విమర్శకులు భావిస్తున్నట్లు కనపడుతున్నది. కాని ఈ బిల్లు వుద్దేశం అటు మాత్రం కాదు. ఏరాష్ట్రంలో విపరీత పరిస్థితులు ఏర్పడి, ఏవిధంగానూ దాన్ని పరిష్కరించడం సాధ్యం కాకపోతే, ఎన్నికలు జరిపి ఆ పరిస్థితిని పరిహరించ వచ్చునని మాత్రమే ఈ బిల్లు వుద్దేశిస్తున్నది అని ఆయన అన్నారు.

పోతే గవర్నర్ జనరల్‌కు ఈ అధికారాన్ని సంక్రమింపచేస్తే దోషమేమిటో తన కర్థం కావడంలేదని ఆయనఅన్నారు. గవర్నర్ జనరల్ వున్నాడంటే ప్రధాని చెప్పినట్లు ఆయన నడవవలసివుంటుంది. అదీ కాకుండా బెంగాలులో వంటి పరిస్థితి ఏర్పడినప్పుడు, రాష్ట్రప్రభుత్వం సలహామీద గవర్నర్ ఆ అధికారాలను వినియోగించడం కంటే కేంద్రప్రభుత్వం సలహామీద గవర్నర్ జనరల్ వినియోగిస్తేనే బాగుంటుంది. అందువల్లనే ఈ బిల్లు అవసరమైంది., అని ఆయన విమర్శకులకు ప్రత్యుత్తరం ఇచ్చారు.

బిల్లుకువచ్చిన సవరణల విషయం ఎత్తుకొని, తాను ఖాజీకరీముద్దీను సవరణను అంగీకరించలేదని ఆయన అన్నారు. 5 సెలల వ్యవధికోసం చేయబడుతూవున్న ఈ యేర్పాటు విషయంలో ఇటువంటి సవరణను అంగీకరించినట్లయితే జరగగల పని ఏమీవుండదని అయ్యంగారు అన్నారు. డా॥ దేశముఖ్ సవరణను అంగీకరించడానికి తన కెటువంటి అభ్యంతరమూ లేదని ఆయన అన్నమీద, పరిమత్తు వారు పయ్యాడ్ అమీరుద్దీన్ సవరణను త్రోసివేసి, డా॥ దేశముఖ్ సవరణను ఆమోదించారు.

బిల్లును డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ సవరణతో పరిమత్తు ఆమోదించింది. బిల్లు చట్టరూపం దాల్చింది.

అనంతరం పరిమత్తు వాయిదా పడింది. రేపు తిరిగి ఉదయం 9 గంటలకు పరిమత్తు సమావేశం జరుగుతుంది.

పామిలా మౌంట్‌బాటెన్ ఉద్యోగాలోచన

లండను, ఆగస్టు 18: లార్డు మౌంట్‌బాటెన్ పుత్రిక పామిలా మౌంటు బాటెన్ భారత హై కమిషనర్ వి. కృష్ణ మీనన్‌కు త్వరలో స్వంత కార్యదర్శి కావచ్చునని, లండను వార్తా పత్రిక ఒకటి ప్రకటించిన వార్త పూర్తిగా నిరాధారమని నిన్న ఒక భారతీయాధికారి ద్వారా నమ్మకంగా తెలిసింది. లేడీ పామిలాకు నిరుద్యోగమైనారిటీ వెళ్లింది. ఏదైనా ఉద్యోగం చెయ్యాలని ఆమె అనుకుంటున్నదట.

శాశ్వతశాంతికి సూత్రాధ్యాయం:

ట్రిగ్వీలీ అభిభాషణ

లేక్‌సక్సెస్, ఆగస్టు 17: ఐక్యరాజ్య ప్రపంచసంపద సమితివారి తొలి సమావేశానికి అనేక దేశాలతో బాటు ఇండియానుంచికూడా శాస్త్రజ్ఞులూ నిపుణులూ 600 మంది వచ్చి హాల్గొన్నారు. ప్రపంచ సహజ సంపదను సద్వినియోగపరచి, వెనుకబడి ఉన్న దేశాలను అభివృద్ధిపరచడానికి ఈ సమావేశం మార్గాలు ఆలోచిస్తుంది.

ఈ సమావేశం ఆరంభంలో మాట్లాడుతూ సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ, శాశ్వత శాంతికొరకు పునాదివేసే కార్యక్రమంలో సూత్రాధ్యాయం ఆరంభమయిందని చెప్పారు. జీవనస్థాయి హెచ్చించడం సమితి మూలసూత్రాలలో ఒకటనీ, దానిని సాధించడానికిగాను ఐక్యరాజ్యసమితి శాస్త్ర పరిజ్ఞానాన్నీ, నిపుణులనూ కూడదీస్తున్నదనీ ఆయన అన్నారు.

సాధారణంగా యుద్ధాలకు దారితీసినవి ఆకలీ, దారిద్ర్యమూనూ. అందుచేత వీటిని నిర్మూలించడం ప్రపంచశాంతికి అత్యవసరం. శాస్త్ర పరిజ్ఞానంపై భావి అభివృద్ధి ఆధారపడి ఉన్నది, అని ఆయన తెలిపారు.

షాబుల్లా హత్య కేసు

అప్రూవర్ క్రాస్‌పరీక్ష

హైదరాబాద్, ఆగస్టు 18: షాబుల్లాఖాన్ హత్య కేసును విచారిస్తున్న ప్రత్యేక న్యాయస్థానంలో ప్రాసిక్యూటర్ ఎతిరాజ్ గారు నేటి ఉదయం విచారణలో ఒక అరగంటసేపు అప్రూవర్ ఆసీర్ పరిశీలన కొనసాగించారు. కోర్టులో ప్రదర్శించబడిన ఖడ్గం షాబుల్లాను హత్యచేయటానికి ఉపయోగించినదే అని అతడు గుర్తించాడు. ఆ ఖడ్గాన్ని హత్యానంతరం ప్రస్తుతం పరారీలోఉన్న జక్రుద్దీన్‌ఖాన్ తన ఇంటిలో వదిలివెళ్లాడని ఆసీర్ తెలియజేశాడు.

"నేను అక్టోబర్ 15 వ తేదీన పోలీసులకు లొంగిపోయినాను. నేనుకనుక ఉన్నదున్నట్లు చెల్లడిస్తే నన్ను అప్రూవర్‌గా తీసుకుని క్షమార్పణ ఇప్పిస్తామని అరెస్టు అయిన వారంరోజుల తరవాత పోలీసు అధికారులు నాకు చెప్పారు. జైలులో జబ్బుచేయటంవల్లనూ, తల్లిదండ్రుల ఆరోగ్యం ఆందోళన కలిగించేటు ఉన్నదని తెలియటంవల్లనూ జామీనుమీద విడిచిపెట్టమని అధికారులను వేడుకున్నాను. 5 వేల రూయిల జామీన్‌మీదనూ, 5 వేల పూచీకత్తుమీదనూ నేను విడుదల అయినా తల్లిదండ్రులను చూశాను. అక్కడినుంచి ఒక సి. ఐ. డి. ఇన్స్‌పెక్టర్ నన్ను మేజస్ట్రిట్ కోర్టుకు తీసుకువెళ్లాడు. నేను అప్రూవర్ కావటానికి ఒప్పుకుంటే క్షమిస్తామనీ, లేకపోతే మిగిలినవాళ్లతో కలిపి జైలుకు పంపిస్తాననీ మేజస్ట్రిట్ అన్నాడు. నేను ఒప్పుకుని వాఙ్మూలం ఇవ్వగా మేజస్ట్రిట్ దానిని రికార్డు చేశాడు." అని ఆసీర్ ఆ పరిశీలనలో తెలియజేశాడు.

ఆ వాఙ్మూలం చదివి వినిపించబడ్డది.

అనంతరం రజ్వీ న్యాయవాదులు ఒకరైన జకర్‌హుసేన్ అప్రూవర్ క్రాసు పరీక్షను ప్రారంభించాడు.

క్రాసు పరీక్ష లో ఆసీర్ ఈ కింది అంశాలు తెలియజేశాడు:

"ఈద్-ఉజ్జహా గడచిన మరుసటి రోజున నేను అరెస్టు అయినాను. రెండు, మూడు ముద్దాయిలు అరెస్టు అయినట్లు పరారీలో ఉండగా నేను పేపర్లలో చదివాను. అయితే వాళ్ళ వాఙ్మూలాలు మాత్రం చదవలేదు. హైదరాబాద్ నగరంలో సుల్తాన్‌షాహి ప్రాంతంలో ఉన్న నిస్సారలీఖాన్ అనే మా బంధువుడి ఇంట్లో నేను దాక్కుని ఉన్నాను. మూడు నాలుగురోజుల కొకసారి నా తండ్రి, తమ్ముడు వచ్చి నన్నుచూసి వెడుతుండేవారు. తన గౌరవము, కుటుంబ గౌరవమూ భగ్నమయేట్లుగా వున్నదనీ, నేను వెంటనే పోలీసులకు లొంగిపోవటం మంచిదని నా తండ్రి అన్నాడు. మా ఇంటిచుట్టూ పోలీసులు బందోబస్తుచేసి పకడ్‌బందీగా కాపలాకాసేవాళ్లు. నేను చేసిన పనులకు నా తండ్రి కష్టపడటం బాగాలేదని నాకు తోచింది.

అందువల్ల నేను, చంచల్‌గూడా సి. ఐ. డి. ఉద్యోగి ఫజల్ రసూల్‌ఖాన్ ద్వారా పోలీసుల వశమైనాను. అప్పుడు నిర్బంధించిన గదిలో మునీంఖాన్ కానీ, మొహ్సిన్ రజాకానీ లేరు. నా వాఙ్మూలాన్ని ఇన్స్‌పెక్టర్ హమీదుద్దీన్‌ఖాన్, గాస్‌పేగ్‌లు రికార్డు చేసుకున్నారు. వారు రెండు, మూడు ముద్దాయిలు అరెస్టు చేయబడ్డారనీ, వాళ్లు నా పేరును వెల్లడించారనీ తెలియజేశారు.

ఆ మర్నాడు మునీంఖాన్‌ను నా దగ్గరకు తీసుకువచ్చారు. నన్నుగురించి నీవు పోలీసులకు చెప్పిందేమిటిఅని నేనతణ్ణి అడిగాను. తాను పోలీసులకు విషయం తెలియజేశానేకాని వివరాలు తెలియచేయలేదనీ, నా ఆజ్ఞమీదనే తాను హత్యచేసినట్లుమాత్రం పోలీసులకు చెప్పలేదనీమునీంఖాన్ తెలియజేశాడు. ఆ తరవాత మొహ్సిన్ రజానికూడా నా దగ్గరకు తీసుకుని వచ్చారు. తాను పోలీసులకు అన్ని విషయాలు వెల్లడించునని అతడు తెలియజేశాడు. వారు వాళ్ళ వాఙ్మూలాలను చూపించలేదు. వారిద్దరూ నా దగ్గరలేనప్పుడే నా వాఙ్మూలం తీసుకోబడ్డది.

నేను వాఙ్మూలాన్ని సమర్పించిన తరవాత రిమాండులోఉంచే ఉద్దేశంలోనన్ను కోర్టులో హాజరుపరిచారు. రిమాండులో ఉన్నప్పుడు, కేసుకి సంబంధించిన వ

స్టాకుల నుండి దొరకును
పడుకు మిశ్రమముగా మాత్రమే వున్నది
ప్రసిద్ధిజెందిన
కాపర్ - కింగ్ రబ్బర్ బెల్టింగ్
2" నుండి 6" వెడల్పుగల 500/550 అడుగుల రోల్సులో
యుద్ధం పూర్వపు రకము
హార్డ్ రోల్సుకు ప్రత్యేక వ్యాపార రేట్లు
మార్షల్, సన్సు అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
ఇంజనీర్లు,
మార్షల్సు బిల్డింగ్,
మదరాసు

టెండరు నోటీసు

విశాఖపట్టణం జిల్లాబోర్డు ఆఫీసు

విశాఖపట్టణం జిల్లాబోర్డు సెంట్రల్ ఆయుర్వేదిక్ ఫార్మసీ కొరకు ముడి ఔషధములు మొదలగునవి 1949-50 వ సంవత్సరమునకు సప్లయి చేయుటకు తే 23-8-49 పగలు 2 గంటలవరకు జిల్లాబోర్డు స్పెషలాఫీసర వారిచే సీల్డు టెండర్లు తీసికొనబడును.

కావలసిన మరతులు అన్నియు విశాఖపట్టణం జిల్లాబోర్డు స్పెషలాఫీసరు వారిని వ్రాసి తెలిసికొనవచ్చును.

(సం.) జా. రామకోటయ్య,
స్పెషలాఫీసరుగాను.

అమ్మకము

రస్టన్సు, క్రాస్లీ, బ్లాక్ స్టోన్సు డేవనల్, లిస్టర్, డీజెల్ ఆయిల్ యింజనులు మేము సప్లయి చేయుదుము వివరములకు: ఇండోలంకా ట్రేడర్సు, 38, లింగచెట్టి వీధి, మదరాసు-1.

ప్రకటన

ఈస్టు యిండియన్ అండ్ బెంగాల్ నాగపూర్ రైల్వేలు

పాకిస్తానుకు ఆవనూనె కస్టమ్సు మెంట్లు

బ్రాందుమూలమున తెలియపరచునదేమనగా ఇండియన్ డొమినియన్‌లోని స్టేషనులనుండి పాకిస్తానుకు (తూర్పు పాకిస్తాన్ సహా) ఆవనూనె కస్టమ్సు మెంట్లు బుకింగుచేయుటకు ఎనుమతి లైసెన్సుగాని, కస్టమ్సు పర్మిట్లుగాని అవసరములేదు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,
బి. యన్. రైల్వే.
చీఫ్ కమర్షియల్ మేనేజరు,
ఇ. ఐ. రైల్వే.

ఉచితము

ఇంటివద్ద తీరిక వేళల్లో నెలకు రు 100/- మొదలు రు 500/- వరకు సంపాదించుకోవలెనంటే దిగువ అడ్రెసునకు యింగ్లీషులో వ్రాయండి. 4 (2-175)
All India Helping Society. (ANM)
Putlighar, Amritsar.

ఏ. వి. ఎస్. టపియోకా ప్రాడక్టులు

శ్రేష్ఠమైన ఏ. వి. ఎస్. టపియోకా పిండి, సెమోలినా, సగ్గుబియ్యం శాస్త్రీయముగా తయారుచేయబడిన మాప్రాడక్టులు. (సర్టిఫికెట్లు పొందబడినవి) పరమైనధరలు పరుకు జంట్సనే సప్లయి చేయబడును రేట్లకు, శాంపిల్సుకు వ్రాయండి.

A. V. Subramaniam,
Tel INSAF
Tapioca Suppliers,
123, Park Road, ERODE (S I)

మిల్లు గుడ్డ అమ్మకము
లైసెన్సు గల చిల్లర వర్తకులకు 15% డిస్కౌంటు యివ్వబడును. వివరములకు: ఎస్. సి. త్యాగరాజన్, క్లాత్ మర్చంటు, ఈరోడ.

టెండరు నోటీసు

కొల్లిపర పంచాయతీ బోర్డు

ఈ దిగువ సంతకము చేసినవారిచే కొల్లిపర పంచాయతీ బోర్డులో 1949-50 సంవత్సరము మెయింటైను చేయవలసిన సుమారు రు 8800/-లు ఎస్టిమేటు మొత్తముచేయు రబ్బిషు, మెటలు వర్కులకు 25-8-1949 తేది సాయంత్రము 5 గంటల వరకు సీలు టెండర్లు అందుకొనబడును.

వివరములు రు 2/- చెల్లించి ఆఫీసు పనిచేయు గంటలలో పొందవచ్చును.

పోనుకుమాటి కృష్ణమూర్తి,
10-8-1949. కార్యనిర్వాహకోద్యోగి,
కొల్లిపర. (తెనాలి తాలూకా)

వామపక్షాల ఐక్య ప్రయత్నం

సోషలిస్టు ఫార్వర్డుబ్లాక్ వర్గాల సంప్రతింపులు

కలకత్తా, ఆగస్టు 17: ఈ వేళ సోషలిస్టుపార్టీ కార్యవర్గం సమావేశమై వామపక్షాల ఏకీకరణ విధానాన్ని గురించి చర్చించిందనీ, ఇంకా మిగిలిన వామపక్షాలతో ఈ విషయం చర్చింపనున్నదనీ తెలుస్తుంది.

ఈ సందర్భంలో సోషలిస్టుపార్టీలో ప్రముఖ సభ్యులు కొంతమంది శెరచ్చంద్ర బోసుతోను, ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుడు ఆర్. యస్. రూయికరుతోను సంప్రతింపులు జరుపుతారని తెలుస్తూంది. ఆర్. యస్. రూయికరుగారు ఫార్వర్డుబ్లాక్ కార్యవర్గం సమావేశానికి కలకత్తావచ్చి, ఇక్కడే ఉంటున్నారు.

సోషలిస్టు కార్యవర్గం ప్రస్తుత సమావేశంలో సోషలిస్టుల మజ్‌దూరు సభకు, ఇండియన్ నేషనల్ ట్రేడుయూనియన్ కాంగ్రెసుకు మధ్య జరిగిన పంథివిషయం కూడా ఒక సారి పునర్విమర్శ చేస్తారని తెలుస్తుంది. కార్యవర్గం ప్రస్తుతం పాట్నా సమావేశంలో అంగీకరించిన సంఘ నియమావళి ఆచరణలో పెట్టాలనీ, క్షణం ప్రజాసామాన్యం సోషలిస్టుపార్టీ సభ్యులుగా చేరడానికి గట్టి ప్రచారం చెయ్యాలనీ తీర్మానించింది. సోషలిస్టు కార్యవర్గంలోని 25సరళో 19సరు ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరిలో సోషలిస్టు పార్టీ కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ్, అచ్యుతపట్వర్ధన్, రామమనోహరలోహియా, ఆచార్యనరేంద్ర దేవు, ముస్లీ అహమ్మద్ దీన్, అశోకమెహతా ముఖ్యంగా పేర్కొనదగినవారు. శ్రీమతి అరుణా అసఫ్‌అలీ, శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ యూసఫ్ మెహరాలీ, ఇంకా కొంతమంది సభ్యులు ఈ సమావేశానికి రాలేకపోయారు. రాజ్యాంగపరిషత్తులో సభ్యుడుగా కిండి కాంగ్రెసునుంచి రాజీనామా ఇచ్చిన సారంగధరదాసు, పురుషోత్తమదాసు త్రికందాసు కూడా ప్రత్యేకాహ్వానంమీద ఈ సమావేశానికి విచ్చేశారు.

గ్రీసు పోరాటములో జర్మనులు

సోవియట్ అరోపణ

లండన్, ఆగస్టు 16: గ్రీసులోపోరాడజనమును చేర్చుటకు అమెరికన్ ఆక్రమణాధికారులు బర్లిన్‌లో ఒక అధికారిని నియమించిరని మాస్కో రేడియో నేడు ఆరోపణ గావించినది. ఈ విధముగా చేర్చుకొనబడువారికి 205శాతపు మార్కు లిచ్చుచున్నారని (వాణెములు) తరువాత అమెరికన్ పౌరస్వత్వము సంపాదించుటలో సహాయము చేసెదమని వాగ్దానము చేయుచున్నారని రేడియో తెలిపెను.

స్మారకనిధులకు సర్ విజయ భూరివిరాళాలు

కాకి ఆగస్టు 16: విజయనగరమ్ మహారాజకుమార్ గారు శ్రీమతి సరోజినీ నాయుడు స్మారక నిధికి రూ 5001/- విరాళ మొసంగియున్నారు. గాంధి జాతీయ స్మారక నిధికి గాను సర్ విజయగారు, పం॥ జ్రా॥ ప్రధానికి రూ 5,256 పంపియున్నారు.

విజయనగరమ్ రాజమాత సరోజినీ దేవి స్మారక నిధికి రూ 2001 సమర్పించెను.

తిరుచెంగోడులో కమ్యూనిస్టుల అల్లరి

సేలమ్, ఆగస్టు 17: ఇచ్చటికి 80 మైళ్ల దూరమున నున్న తిరుచెంగోడ్‌లో సోమవారమురాత్రి జరిగిన మహాసభకు ఆటంకములు కల్పింప కమ్యూనిస్టులని చెప్పబడు 23 మంది ప్రయత్నించి విఫల మనోరథులైరి. ఈ సభ భారత స్వాతంత్ర్యద్వితీయ వార్షికోత్సవ సందర్భమున జరిగెను. వీరు ఎఱ్ఱజండాలు విసరుచు నినాదములు గావించుచు పట్టణమునందలి ముఖ్య వీధులలో ఊరేగింపు చేసిరి. పోలీసులువచ్చి శాంతి నెలకొల్పిరి. కొట్లాటలో ఒకనికి గాయములు తగిలెను. సభమాత్రము నిరంతరాయముగా జరిగిపోయెను. పోలీసులు 11 మందిని అరెస్టుచేసి వారిపై కేసులు పెట్టియున్నారు.

జనరల్ ఓమర్ బ్రాడ్లే

వాషింగ్టను, ఆగస్టు 16: ఈ వేళ జనరల్ ఓమర్ బ్రాడ్లే అమెరికా సర్వసైన్యాధ్యక్షుపదవి స్వీకరించారు

ఈయన యింతవరకు సైనిక కార్యాలయాధిపతిగా ఉండేవారు. అమెరికా రక్షణశాఖా కార్యదర్శి లూయీ జాన్‌స్టన్ ఈయన చేత ఈ వేళ అమెరికా సర్వసైన్యాధ్యక్షుపదవి స్వీకరింపజేశారు. అమెరికా కాంగ్రెసు ఈ మధ్యనే ఈ పదవిని సృజించింది. ఇది సృజించిన తరవాత ఈయనే మొదట ఈ పదవి ఆక్రమించారు.

కరాచీలో హైకమిషనర్ భవనంమీద దాడి

దుండగీండ్రకు పాకిస్తాన్ ప్రధాని ప్రసంగం వివరాలు

కరాచీ, ఆగస్టు 16: ఆగస్టు 15 వ తేదీన పాకిస్తాన్‌లోని ఇండియా హైకమిషనర్ భవనంమీద భారతదేశపు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయటంతో, పాకిస్తాన్ దుండగీండ్రు కొందరు అల్లరి చేశారు. ఆ సంపుతో పాకిస్థాన్ ప్రధాని లియాకతాలీఖాన్ చేసిన ప్రసంగం యొక్క అధికార ప్రకటన ఈదినం వెలువడ్డది. పాలనాధికారాన్ని తమంతతాము చేపట్టి ప్రవర్తించినందుకుగాను పాకిస్థాన్ ప్రధాని ఆ సంపును మందలించారట.

"మీకైనా బాధాకరమైన విషయాలుంటే నాతోవచ్చి చెప్పాలిగాని మీ యంతటికి మీరు అధికారాన్ని చేపట్టడము యేమంత బాగాలేదు. పోలీసులు కాల్పులు చేయవలసిరావటమూ, ఒకరు మరణించటమూ, మరి కొంతమందికి గాయములుతగలటమూచాలాచింతాకరం" అన్నారు. ఇంతలోనే, 'ఆయన పాకిస్థాన్ జెండా కోసం మరణించిన ఆత్మత్యాగి' అని అంటూ జనంలోనుంచి కొందరుఅరచారు. అందుకుసమాధానంగా ప్రధాని 'అలాగైతే మీరంతశాంతంగా ఇంటికివెళ్ళి ఆయన ఆత్మశాంతికి ప్రార్థనలు చేయవలసివుంది. పాకిస్థాన్ జెండా గౌరవాన్ని కాపాడవలసిన అవసరం యేర్పడితే ప్రప్రథమంగా ప్రాణా లర్పించటానికి నేను సిద్ధంగా వున్నాను. మీరంతా శాంతంగా ఇళ్ళకు వెళ్ళండి. ఇందులో యేదైనా అత్యాచారం జరిగివుంటే న్యాయవిచారణ జరిపించి అపచారులను శిక్షించే యేర్పాటు చేయించగలనని హామీ యిస్తున్నాను' అని పంపివేశారు.

డాన్ పత్రిక వ్యాఖ్య

ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ పాకిస్థాన్ పత్రిక డాన్ ఇలా వ్రాసింది.

జనం ఇలా ఇండియా కమిషనర్ భవనంమీదపడి గల్లంతుచేయటం చాలాతప్పు. దేశభక్తి యెంతవున్నా, శాంతి భద్రతలను కాపాడుతున్న అధికారులను తిరస్కరించి ఇలాంటిపని చేయటం అసంగతం.

'భారతదేశం మనపట్ల ఎడనెడా, అనేక అపకృత్యములు చేస్తున్నా భారతదేశానికి మనకూవున్న స్నేహసంబంధాలస్థితి యెలావున్నా ఇక్కడి మనమన్యవున్న భారతీయులను రక్షించవలసిన ఘనిత్రమైన బాధ్యత మనమీద వుంది.

'కాని హై కమిషనర్ భవనంమీద అలా అగ్రస్థానం భారతీయులు తమ జెండాను ఎగురవేయటంతప్పు' అని ఆపత్రిక వ్యాఖ్యానించింది.

కరాచీ సంఘటనలు మహమ్మద్ ఇస్మయిల్‌గారి ఖండన

చెన్నపట్నం, ఆగస్టు 17: భారతదేశ ముస్లిం లీగు అధ్యక్షుడు ఆగస్టు 15వ కరాచీలో జరిగిన సంఘటనలనుగూర్చి ఈ ప్రకటన చేయుచున్నారు:-"కరాచీలోని అధికారులు గట్టిగా పరిస్థితులను వెంటనే అదుపులోకి తెచ్చినందూ హైకమిషనరు ఆఫీసుపై జాతీయ పతాక ఆరోహణ సందర్భమున జర్గినదని చెప్పిన సంఘటన చాలా విచారకరమైనది. ఎవరైనా ఏమైనా చెప్పదలచుకొన్నదూ వారివారి ప్రభుత్వములకు చెప్పుకోవలెనుగాని, పసుబలమును ప్రదర్శించి తీవ్ర అధిక్షేపణీయమైన ప్రదర్శనలు గావించి, అట్టి సంఘటనలకు దారితీయుట సంతాపకరము. మన జాతీయ పతాకముయెడ తగు గౌరవమును ప్రజలుప్రదర్శించునట్లుచూచుట పాకిస్థాన్ అధికారుల నాయకుల విధి అయి ఉన్నది ప్రతి భారతీయుడును అతడు ఏ మతమునకు చెందినవాడయిననూ తన జాతీయపతాకకు అర్హమయిన గౌరవమును సంపాదించుటతప్పనేరు భావమును సహించజాలడు."

కాశ్మీరు కమిషన్ సమావేశం

శ్రీనగర్, ఆగస్టు 17. విక్యరాజ్య సమితి కాశ్మీరు కమిషను సభ్యులందరు నేడు సమావేశమై రాబోవు సమష్టి పాకిస్థాన్-భారత యుద్ధవిరామ సంభాషణలలో అవలంబింపదగిన పద్ధతులనుగూర్చి రెండుగంటలసేపు చర్చ జరిపిరి సభలో ఉత్పన్నము కాదగిన సమస్యలన్నిటిని కమిషనువారు క్షుణ్ణముగా దర్శించిరని, ఈ సమస్యల పరిష్కార సాధనములను వాదములను విషయజాలమును సేకరించి యుంచిరని తెలియుచున్నది.

కమిషను సభ్యులలో మొదటిజట్టు రేపు ఢిల్లీకి బయలుదేరి వత్తురు. సభ్యులందరు కమిషను కార్యాలయముఢిల్లీకి మారుటకని వారము లోపుగా పూర్తియగునని తెలియుచున్నది. ఆగస్టు 22 తేదీ ప్రారంభం కానున్న సమష్టిసభకు జర్మోస్లోవేకియా సభ్యుడును, కమిషను అధ్యక్షుడును అగు డా॥ ఓట్టుమిస్సాచెరీ అగ్రాసనాధిపత్యం వహించును.

బర్మాలో విదేశీ పెట్టుబడులకు అనుమతి

విదేశమంత్రి వివరణ

వాషింగ్టను, ఆగస్టు 17: శనివారం నుండి ఇక్కడ ఉన్న బర్మా విదేశాంగ మంత్రి ఊమాంగు, బర్మా ఆర్థికాభివృద్ధి కొరకు విదేశీ పెట్టుబడి బాగుగా స్వీకరించడానికి బర్మా ప్రభుత్వంవారు చేస్తున్న ఏర్పాటులను పత్రికా విలేఖరులకు వివరించారు. పెట్టుబడి అమెరికానుంచే కాక బ్రిటనునుంచి కూడా స్వీకరించబడుతుందట. ఈ పెట్టుబడుల బర్మా దేశీయ వ్యాపారానికిగాని విదేశీయుల ప్రతిఫలానికిగాని నష్టం ఉండదని ఆయన అన్నారు. యుద్ధసామగ్రి, యుద్ధ పరికరములను బర్మా ప్రభుత్వం నడుపుతుంది. రైల్వేలు, కాలువలు, విద్యుచ్ఛక్తి, రేడియో, బొగ్గు, కలప, చక్కెర పరిశ్రమలలో పైవారు పెట్టుబడి చేయవచ్చు. ఏ పరిశ్రమ ఎంతకాలంవరకూ జాతీయం చేయబడదో ముందుగా తెలుపబడుతుంది మరి 20, 25 ఏళ్లవరకూ బర్మా విదేశీ పెట్టుబడిని ఆమోదించవచ్చునని ఊమాంగు అన్నారు. పెట్టుబడిదారులు నూతన యంత్రాలకారకున్నూ, లాభాల రూపంలోనూ ద్రవ్యాన్ని ఎగుమతి చేయవచ్చు. ఇందుకు సరిపడే డాలరు స్టెర్లింగు పరపతి బర్మా కున్నది.

బర్మా అమెరికాలమధ్య గల సమస్యలను గురించి బర్మా విదేశాంగమంత్రి అమెరికా ప్రభుత్వశాఖతో మూడు రోజులు చర్చించారు. ఈయన రాకవల్ల బర్మా అమెరికాలమధ్య ఉన్న సంబంధం మరింత దృఢపడవచ్చునని డీన్ఎచిసన్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

అలిఘర్ జైల్లో కమ్యూనిస్టుల అల్లరి

లక్నో, ఆగస్టు 17: స్వాతంత్ర్యదినం నాడు అలిఘర్ జైల్లోవున్న కమ్యూనిస్టులు. తమ కొట్టములమీద నల్లజండా యెగురవేసి, లోపలికి జర్రిపోమంటే నిరాకరించి వార్డర్లమీద తిరుగుబాటు చేశారు. ఆ సంఘర్షణలో పోలీసు నూవరిండెంటుతోసహా చాలామందికి గాయాలు తగిలినై.

వార్డర్లు ఈ నల్లజండాను తీసివేశారు. కాని ఖైదీలు మరొక జెండా తెచ్చి ఎగురవేశారు. తదుపరి వార్డర్లు వారిని కొట్టాలలోకి వెళ్ళమని కోరారు. కాని ఖైదీలు వినక, తిరుగుబాటుచేసి వార్డర్లమీద రాళ్లు రువ్వారు. పోలీసులు లాఠీ చార్జీ చేశారు.

బొంబైరాష్ట్రం భాషా ప్రాంతాలుగా విభజన

అసెంబ్లీకి తీర్మానం

మూరత్, ఆగస్టు 17: భాషా సాధారము చేసికొని ప్రాంతీయ రెవెన్యూ డివిజనుల నేర్పరుపవలెనని సెప్టెంబరు 9 తేదీన పూనాలో ప్రారంభము కానున్న బొంబాయి ఎసెంబ్లీలో ప్రతిపాదింపబడనున్న ఒక తీర్మానము కోరుచున్నది. మహారాష్ట్ర భాషా ప్రాంతమును కొంకనును, మహారాష్ట్రీయును ఒక డివిజనుగాచేసి, దానికి ఒక కమిషనరును నియమించి ఆతని కార్యస్థానమును బొంబాయిలో నుంచవలెనని, ఇట్టులే కన్నడభాషాప్రాంతమును కర్ణాటకమును ఒక డివిజనుగాచేసి, దాని కమిషనరు కార్యాలయమును హుబ్లీలోను, గుజరాతీ భాషాప్రాంతమును గుజరాతును ఒక డివిజనుగాచేసి, దాని కమిషను కార్యాలయమును అహమ్మదాబాదులో గాని, బరోడాలోగాని యేర్పరుపవలెనని తీర్మానముకోరుచున్నది.

కర్ణాటక ఏకీకరణము

హుబ్లీ ఆగస్టు 17: కర్ణాటకము మైసూరు సంస్థానముతో కలిసిపోవునమృదు విశ్వాసమును మైసూరుసంస్థాన రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుపట్ల త్రుటి. సుబ్రహ్మణ్యంగారు నేడువెల్లడించిరి. కర్ణాటకము మైసూరుమహారాజుకు నామమాత్రపు అధిపతిగా అంగీకరించినట్లయిన మనకు చిరవాంఛితము అగుటకు త్వరలో తప్పక ఫలించును' అని ఆయన నవయుగపత్రిక ద్వితీయ వార్షికోత్సవములో అధ్యక్షోపన్యాసము గావించుచు చెప్పెను.

ముస్లిము సమాఖ్యగురించి మధ్య ప్రాచ్య ప్రముఖుల అభిప్రాయములు

కైరో, ఆగస్టు 17: ప్రపంచ ముస్లిము సమాఖ్య ఏర్పడవలెనని ఈమధ్య పాకిస్తాను మునిసులీరు అధ్యక్షుడు చేసిన సూచనకు ఈజిప్టు రాజకీయనాయకులు, మేధావంతులు అనుకూలముగ నున్నారు. గాని ప్రస్తుతము మధ్యప్రాచ్య పరిస్థితులు అట్టి సమాఖ్యకు అదనుకావను భావమును వెల్లడించిరి. అసలు ముందుగా దాని అవసరమై ఆలోచించుటకుముందు ప్రాథమిక సమావేశము జరుగవలెనని తరువాత అసలు సభ జరుగవచ్చునని ఒక రనిరి.

ఇండొనీషియా పట్ల డచ్చి విధానం

హాలెండు విధానాన్ని గూర్చి ప్రధాని వివరణ

హేగ్, ఆగస్టు 17. ప్రాక్పశ్చిమముల మధ్యనూ హాలెండ్ ఇండొనీషియాల మధ్యనూ సామరస్యాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించుతుంది. అధికారాన్ని వెంటనే ఇండొనీషియా ప్రజల హస్తగతం చేయటానికి మన రాజ్యాంగ చట్టంలో ఎట్టి అవరోధాలూ లేవు. 1948 ఒడంబడికను, రెన్విల్లే ఒడంబడికను దృష్టిలో వుంచుకుని ముందుకు పోతాం. యుద్ధవిరమణ కార్యక్రమ పరిస్థితినిగురించి యెప్పటికప్పుడు పార్లమెంటుకు తెలియజేస్తూవుంటాం. రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆపవలసిన పనేమీ లేదు. అయితే యుద్ధవిరమణ ఉత్తరువులు సక్రమంగా అమలుజరుగవలసి వుంటుంది. రిపబ్లికన్ ప్రభుత్వం చేతిలో ఇప్పుడు జోగ్జకార్తా ప్రాంతంమాత్రమే వుంది. తక్కిన ప్రాంతాలన్నిటిలోనూ వారిని బలపరచేవారున్నారు అని డచ్ ప్రధాన మంత్రి, ఈ వేళ పార్లమెంటులో ఇండొనీషియా సమస్యపై జరిగిన చర్చ సందర్భంలో ప్రకటించారు.

రైల్వే సైన్యాలు

ఢిల్లీ, ఆగస్టు 17: ఇండియా ప్రభుత్వ రైల్వేలందు వర్కు షాపులందు నిర్మాణ కేంద్రాలందుప్రాంతీయ సైన్యాలనుఏర్పాటు చేయదలచినట్లు మంత్రి వర్గం వారు నేడు ప్రకటించిరి. కొద్దివారాలలో మూడు వంతుల సైన్యం చేర్చుకొనబడును. వారికి శిక్షణ యొసంగుటకు సైనికోద్యోగులను పంపెదరు.

ఇందు చేరదలచిన రైల్వే ఉద్యోగుల పేర్లు వ్రాసుకుంటారు. పూర్తికాగానే శిక్షణ యొసంగెదరు. ఇందు రిక్రూట్లని, వాలంటీరులని రెండు తెగలుండును. అసలు సైన్యానికి వీరు తోడుగ అత్యవసరసమయములందు పనిచేయుదురు.

కాకినాడ బ్రహ్మసమాజ షష్టిపూర్తి ఉత్సవము

కాకినాడ, ఆగస్టు 16: స్థానికబ్రహ్మసమాజ షష్టిపూర్తి ఉత్సవము, 20-వ ఆంధ్రాస్తిక మహాసభ, సర్వమత సామరస్యసభ, ఈనెల 19, 20, 21, 22 తేదీలలో ఇక్కడి బ్రహ్మోపాసనా మందిరమున జరుగును

మదరాసు మార్కెట్టు

మదరాసు, ఆగస్టు 18;

బంగారు - వెండి	
(ముగింపుధర - పాయం 6-30 గం॥లకు. సవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	75-6-0
పెట్లా బంగారు	115-6-0
మూస బంగారు	118-6-0
వెండి 100 తులాలు	163-6-0
వెండి ఒక తులం	1-10-6
వేరుశెనగ గింజలు	
(531పౌనులు (ఒకటికి) మెషిన్ పరకు బజారు ధర)	180-8-0
వేరుశెనగనూనె బజారు ధర (ఫేవరేజి) (8%,5 % ఎఫ్. ఎఫ్.ఏ. బేసిస్)	372-0-0
ఆముదం	
(500 పౌన్లు) గల కాండి ఒకటికి	
మొదటిరకం	రు. 295-0-0
రెండవరకం	రు. 280-0-0
కొబ్బరినూనె	
37(పౌన్లు)గలడబ్బాకి	రు 33-8-9
	రు 34-8-9
పంచదార	
షుగర్ కాండీ	15-0-0
"కాన్పూరు"(2అందరు)	114, 117
ఫ్లవర్ సుగర్ కాండి	16- 0-0
శివానగర్	21-0-0
అస్కా చిల్లర ధర పౌనికి	1-10-6
	1-12-0

AT HALF PRICE!
Special Independence Sacrifice

3 YEARS GUARANTEE
For each Time-piece and Wrist Watch for Accuracy and Durability
ALARM TIME-PIECE-
4" dial - Rs ~~24/-~~ Rs.13/8
5" dial (Repeater Alarm) Rs ~~30/-~~ Rs.18/-
WRIST WATCH (Even sq)
Nickel case Rs ~~16/-~~ Rs 12/8
Rolled gold Rs ~~32/-~~ Rs.16/-
Centre Second Rs ~~24/-~~ Rs 18/8
-Do-R/gold Rs ~~44/-~~ Rs 22/-
Postage Extra.
YOUNG INDIA WATCH CO.
Post Box 6744, Calcutta 7

గనోక్స్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

కుట్టుపనివాని యదార్థ మిత్రము
కాలితో త్రొక్కునది చేతితో త్రిప్పునది


ఉషా
కుట్టుడు మెషిన్
తయారు చేసినది
శే యింజనీరింగ్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.
ఏజంట్లు: (1) పి ఎల్. మల్‌హోత్రా
1, మౌలనీరోడు, మద్రాసు. 17
(2) నాఘూలాల్జీ, గన్‌ఫౌండ్రీరోడు,
హైదరాబాద్ (డక్కన్)

అవి మంచివి..
అవే విల్స్


WILL'S Navy Cut
Medium Cigarettes
6¼ అణాలకు 10
స్థానిక పన్నుల సవరణలకు పాత్ర మగును
W. D. & H. O. WILLS, BRISTOL & LONDON

రేడియో ప్రోగ్రాములు

ఆగస్టు 20 శనివారం

మద్రాసు (ఎ). ఉ 7-30 రామూరాట పాట. 8-30 మద్రాసు (బి) వలె. మ 1. మద్రాసు (బి) వలె. 4. పిల్లల కార్యక్రమం (ఆడ్లిమున) సా 5-30 ఎస్. ఎస్. గోవిందరాజులు పాట. 6-20 వి. గౌరి పాట. 7. నగేష్ ఆర్. జెనిగాల్ 7-30 రికార్డులు 7-45 ద్వారం వెంకటస్వామి నాయుడు ప్రేలు. 9-30 మద్రాసు (బి) వలె. 10. పాశ్చాత్య సంగీత రికార్డులు.

మద్రాసు (బి): ఉ 6-30 బాలానందం, విశ్వకళా. వ్యాపతి కామేశ్వరి. మ 1. మహిళామండలి. ఏవితల్లి శ్రీ శ్రీ నేయం. పాతపాటలు పెళ్ళిపాటలు. ప్రసంగం వి. శీల శేణుగానం. మహిళాలోకం వచ్చేవారపు విశేషాలు. 4. మద్రాసు (ఎ) వలె. సా 5-30 మద్రాసు (ఎ) వలె. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. గ్రామ జీవనం పౌరబాధ్యతలు స్త్రీలవిధులు. ప్రసంగం. కె. శాంతి 'సుభ' గేయం వ్యాఖ్యానము ఈ సమయంలో ఖగోళ పరిజ్ఞాన ప్రసంగం. కబీర్ భజన్. 7-45 మద్రాసు (ఎ) వలె. 9-30 వి. వి. శర గోపన్ రికార్డులు. 9-45 వా ద్య గో ష్ఠి 10-0 శాస్త్రీయ సంగీత రికార్డులు.

విజయవాడ, ఉ 7-30 అబ్దుల్ అజీజ్ పాట. 8-15 శ్రోతలుకోరిన రికార్డులు. 8-30 వి. హెచ్. కృష్ణమూర్తి పాట. మ 4. బొమ్మరిల్లు. పరుగునరారె. తేపాలా సంని పట్టిగొప్పలునాటిక. ప్రపంచంలోని వింతలు: ఈజిప్టులోని పిరమిడ్లు, మీ సందేహాలు. చిక్కుప్రశ్న. చిలుక పలుకులు సెలవు బాలపాపలార. సా 5-30 అబ్దుల్ అజీజ్ పాట. 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసువుండి) 7-30 ఉభయ భాషలో వి 7-45 మద్రాసువలె. 9-30 రికార్డులు 9 40 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

హైదరాబాద్, ఉ 7-45 కన్నయ్యలాల్ గీత్ భజన్. 8-20 చెరుకుపల్లి సత్యనారాయణ వేణువు. 9-15 శ్యామలా దేవి తుమ్రీ ఘజల్ సా. 5 శ్యామలాదేవి. ఖయాల్ 5-15 మహమ్మద్ యాకూబ్, ఘజల్ 5-25 మాధవలాల్ సింధీ గీత్ భజన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం పురాణకాలక్షేపం కె. వి. ఎన్. శాస్త్రి. ఇటికాల నీలకాంతరావు, పల్లెపదాలు ఆరోగ్య సూత్రాలు ప్రసంగం. ప్రేమ పరిణామం రికార్డులతో కథ రచన కె. సీతారామయ్య 7-55 మహమ్మద్ యాకూబ్ బాద్రా 8-45 చెరుకుపల్లి సత్యనారాయణ వేణువు 9-15 శ్యామలాదేవి. శాస్త్రీయ సంగీతం 9-30 కన్నయ్యలాల్ భజన్ 9-55. మాధవలాల్ సింధీ భజన్ గీత్ 10-10 శ్యామలాదేవి. ఖయాల్ మార్కాస్ 10-40 శ్యామలాదేవి తుమ్రీ ఘజల్.

గమనిక

తిరుపతి పురపాలకసంఘ సభ్యులలో బహుసంఖ్యాకులు జూలై 27 న జరిపిన ప్రత్యేక సమావేశంలో కమిషనరుపై అవిశ్వాస తీర్మానము చేసినట్లు లోగడ ప్రకటితమైనది అది సరికాదు. కమిషనరుగారి చర్యను నిరసిస్తూ అభిశంసనతీర్మానమూత్రమే చేసినది పాఠకులు గమనింపగోరిక. ఆం. ప. సం.

సవరణ

ఆంధ్రపత్రిక ఆగస్టు 15 స్వాతంత్ర్య సంచిక 21 వ పేజి 1 వ కాలములో "రాజా గోల్డు కవరింగ్ కంపెనీ", మచిలీపట్టణము వారి ప్రకటనలో "పోస్టేజి రు. 1-14-0" అని ప్రచురింపబడినది. ఇది 0 14-0 (పదునాలుగు అణాలు) అని చదువుకొనవలెను.

20-8-49 నుండి 3-వ వారం.
బ్రాడ్వేలో
"రక్షరేఖ"
(తెలుగు)
అంజలీదేవి - భానుమతి -
నాగేశ్వరరావు - శివరావు-
నటించిన చిత్రము.
రోజు 3 ఆటలు. 3-0, 6-15 & 9-15.

శుక్రశక్తి
ధాతుపుష్టి లోపము, పుంస్త్వ హీనత, పొగొట్టి యౌవనశక్తి, బలము, ధాతుపుష్టి వృద్ధి పరచును పెద్దది చు 6/- చిన్నది రు 4/-లు. వి పి. రు 0-14-0 లు.
అగ్నిరాజ్
అమ్లాదిక్యత, అజీర్తి, వాయువు, కాళ్ల నొప్పులు తదితర కడుపు నొప్పులు అన్నిటిని పోగొట్టును. ఖరీదు రు 3/- వీ పి 14 అణాలు
లాభకరమైన వ్యాపార షరతులు జాబులు యింగ్లీషుతో స్పష్టంగా వ్రాయండి.
DACCA OUSHADHALAY LTD [A M]
56c, Beadon St Calcutta

ఆసియాలోని లోహ సహజ సంపద

దుబారా చేయరాదని సమితికి వాడియా నివేదిక

లేక్ సక్సెస్, ఆగస్టు 16: 'ఆసియాలోని ప్రధాన లోహాల సహజ సంపదలను దుబారాచేసి తరిగి పోనివ్వకూడదు. అలా జరిగితే ప్రపంచమంతా ప్రధాన లోహాల కొరత యేర్పడుతుంది. తూర్పు రాజ్యాలన్నిటిలోనూ నిర్మాణ కార్యక్రమం తీవ్రంగా సాగబోతున్నది. అందువల్ల 50, 75 సంవత్సరాలలో పశ్చిమ రాజ్యాలకు ప్రధాన లోహాలు అందక ఇబ్బంది యేర్పడుతుంది. సరియైన పద్ధతిలో ఈ లోహాలను మన్నికగా వాడుకోవటానికి తగినవిధానం అమలు జరపాలి' అని భారత ప్రభుత్వ ఖనిజసంపదల సలహాదారు డి. యన్. వాడియా, ఐక్యరాజ్యసమితి ప్రపంచ సహజసంపదల సంఘానికి సమర్పించటానికి తయారుచేసిన నివేదికలో తెలియజేస్తున్నారు. సహజసంపదల సమావేశం రేపు ప్రారంభమౌతుంది.

ఈజిప్టు న్యాయశాఖ మంత్రి రాజీనామా

కైరో, ఆగస్టు 17: ఈజిప్టు న్యాయశాఖమంత్రి అహమ్మద్ కషాబాపాషా తనపదవికి రాజీనామా ఇచ్చారు. విదేశాంగ విధానం విషయంలో విభేదాలే ఇందుకు కారణమని చెప్పారు.

ఈయనస్థానానికి అహమ్మద్ అల్లూబాబే నియమితులైనారు.

వీరిద్దరూ కూడా లిబరల్ పార్టీకి చెందినవారే.

కషాబాపాషా లోగడ విదేశాంగ మంత్రిగా వ్యవహరించారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలలో ఈజిప్టు ప్రతినిధిగ వర్తనాయకులుగా పాల్గొన్నారు. (పి. టి. ఐ. రాయిటర్).

గ్రీకుగోరిల్లాలపై యుగోస్లావ్ ముట్టడి

లండను, ఆగస్టు 16: ఉత్తరగ్రీసులో ఒకచోట గ్రీకుగోరిల్లా దళములను యుగోస్లావ్ సేనలు తీవ్రంగా ముట్టడించినవని గోరిల్లారేడియో నేడు ఆరోపించినది. యుగోస్లావియాకు పారిపోయిన గ్రీకు గోరిల్లాలను యుగోస్లావ్ ప్రభుత్వం నిరాయుధులనుచేసి బంధించినదని ఏథెన్సు రేడియో ప్రకటించింది.

ఆల్బేనియా సరిహద్దులోనికి గ్రీకుప్రభుత్వసేనలు చొచ్చుకువస్తున్నవనీ, దీనినాపు చేయవలసిందనీ, ఆల్బేనియన్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తిచేసినట్లు టైరానారేడియో ప్రకటించింది.

కర్నూలులో కేంద్ర ధర్మల్ స్టేషన్

మదరాసు, ఆగస్టు 17: కర్నూలులో ప్రస్తుతమున్న ఆయిల్ ఇంజిన్ సెట్సును తీసివేసి 5 వేల రిజా శక్తినుత్పత్తి చేయగల రెండుసెట్టులతో కేంద్రథర్మల్ స్టీం ఎలెక్ట్రిక్ స్టేషన్‌ను ఒకకోటి 45వేల 27 లక్షల అంచనా వ్యయముగల ప్రణాళికను మదరాసు ప్రభుత్వము మంజూరు చేసినది. కొనసాగుతున్న, పామిడి, అనంతపురములలో సబ్‌స్టేషనులు వుండును. కర్నూలు, పరిసరములలో నిర్మించనున్న పరిశ్రమలకు అవసరమగు విద్యుచ్ఛక్తి సరఫరా ఈ స్కీమువల్ల ఏర్పడును. క్రమేణా కర్నూలు థర్మల్ స్టేషన్ తుంగభద్రప్రాజెక్టుతో కలుపబడుతుంది.

ఈ స్కీము నిర్మాణములో వున్న రాయలసీమ జిల్లాలకు మైనూర్ విద్యుత్ పవర్సయి, కడప, హిందూపూర్, నంద్యాల్, తాడిపత్రి థర్మల్ స్కీములవల్ల రాయలసీమకు అవసరమగు విద్యుచ్ఛక్తి తగినంతగా అందుబాటు అవుతుంది.

మాజీ సైనికుల పునరుద్ధరణ నిధి

మదరాసు, ఆగస్టు 17: మాజీ సైనిక పునరుద్ధరణనిధి వినియోగము గురించిన పలు విషయములు మాజీసైనిక పునరుద్ధరణనిధి సంఘమువారు పరిశీలించి ఆమోదించిరి.

సమావేశమునకు మదరాసు గవర్నరు భావనగర్ మహారాజా అధ్యక్షత వహించిరి. వైజాగ్ మాజీసైనికుల కాలనీకి విరాళము ఇచ్చుట, తిరుమనంలోని లేడీ వెలింగ్‌డన్ కుష్ఠు ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నవారికి సహాయము ఇచ్చుట, తూర్పుగోదావరిజిల్లాలో మాజీసైనికుల పిల్లలనిమిత్తం హాస్టల్ నిర్మించుట గురించి, ఇంకనూ మాజీ సైనికులకు సంబంధించిన పలువిషయములను పరిశీలించిరి.

సర్. ఎస్. వి. రామమూర్తిగారు

మదరాసు, ఆగస్టు 17: శ్రీ. సర్. ఎస్. వి. రామమూర్తిగారు నేడు సాయంకాలం బెంగుళూరునుండి వచ్చి, 19వ తేదీ ఉ॥ ఢిల్లీకి ఆంధ్రరాష్ట్ర రాయబార సందర్భమున పాలెలనున్నారు.

మహాత్ముని అహింసాధర్మం ప్రాణంగా ఏకప్రపంచ సమాఖ్య నిర్మాణం

సర్వమానవ సమత్వానికి మార్గమని హారిస్ పోఫర్డ్ దంపతుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 మహాత్ముని నాయకత్వంక్రింద ఇండియాలో అహింసాయుతంగా కొనసాగిన పోరాటం ఏకప్రపంచ సమాఖ్యను నిర్మించడానికి ప్రాణంపోసిందని అమెరికన్ ఫెడరలిస్టు ఉద్యమనాయకులైన హారిస్ పోఫర్డ్ దంపతులు నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

భారతదేశంలో నగరాలలోను, గ్రామాలలోను నివసిస్తున్న ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితులను పరిశీలిస్తూ ఈ దంపతులు ఇప్పటికి ఆరు నెలలుగా ఇండియాలో పర్యటిస్తున్నారు. నేటి ఉదయం వీరు పండిట్ నెహ్రూను కలుసుకొని ఏక ప్రపంచ సమాఖ్యను గూర్చి చర్చించారు.

మహాత్మాగాంధి భారత జాతీయకాంగ్రెసు సంస్థను నిర్మించిన పద్ధతులమీదనే ప్రపంచ ప్రజాసంస్థను ఒకదానిని నిర్మించి, ఆ సంస్థద్వారా అహింసాయుతంగా ఉద్యమాన్ని లేవదీసినట్లయితే, ప్రపంచంలో అన్నిరాజ్యాలవారున్నూ తమ అధికారాలను, తమ బలాలను ఒకే ఒక ప్రపంచ ప్రభుత్వంపరం చేయగలట్లు ప్రజాభిప్రాయాన్ని కేంద్రీకరించ వచ్చునని ఈ దంపతులు అభిప్రాయపడుతున్నారు.

పోతే ఈ భావాన్ని బలపరిచే జనం ఎక్కడి వున్నారు అన్న ప్రశ్నకు గూడా వీరు తగిన సమాధానం ఇచ్చారు. ప్రపంచంలో అమెరికా, రష్యాలు బాగా తర్కమైన రాజ్యాలుగా ప్రథవిల్లి, ప్రపంచాధిపత్యంకోసం తంటాలు పడుతున్న సమయంలో ఈ రెండు రాజ్యాల చేతుల్లోను పడకుండా తమ బ్రతుకు తాము బ్రతుకుదామనే జనం ప్రపంచంలో చాలా వున్నదని, భారతదేశం ఈ మధ్యే మార్గ ప్రజానీకానికి చెందినదే అన్న అభిప్రాయం అమెరికాలో తీవ్రంగా ఏర్పడి వున్నదని, వీరంతా ఈ విధమైన ఏక ప్రపంచ సమాఖ్య నిర్మాణాన్ని బలపరచగలరని వారు స్పష్టపరిచారు.

ఇండియా ప్రజ ఎంతవరకు ఈ భావానికి సుముఖంగా వున్నది అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, తాము చూచినంతవరకు ఈ భావంపట్ల అంతా సుముఖంగానే వున్నట్లు కనపడినా, ఇంతకుమించిన కార్యకలాపం చాలావున్న కారణంగా ఇప్పుడప్పుడే ఆశయం ఒక రూపాన్ని పొందేసావకాశం లేదేమోనని అన్నారు.

తాము ప్రచరిస్తున్న విధంగా ప్రపంచ సమాఖ్య ఏర్పడినపక్షంలో జాతి విభేదం అనేది పూర్తిగా తొలగిపోయి సర్వమానవ సౌభ్రాతృత్వ, సమానత్వాలు ప్రథవిల్లి ప్రపంచం సుఖసంపదలకు ఆట పట్టుకాగల పని హారిస్ దంపతులు చెప్పారు.

ఇండోనీసియా స్వాతంత్ర్యోత్సవాలు

డా॥ సుకర్నో హెచ్చరిక

బటేవియా, ఆగస్టు 17: "ఇండోనీసియా ప్రజలకు ఏవిధమైన మరకలు లేకుండా సంపూర్ణాధికారాలను పూర్తిగా అప్పగిస్తూ సమగ్ర ఒడంబడికను చేసుకొనటానికే హేగ్ రౌండ్ టేబుల్ సమావేశం ముఖ్యంగా సమావేశమవుతున్నది. అటువంటి సమగ్ర ఒడంబడికవల్లనే యుద్ధము, అరాచకము తొలగిపోగలవు." అని ఇండోనీసియా రిపబ్లిక్ అధ్యక్షుడు సుకర్నో నేడు జోగ్జకర్తా రేడియోలో ప్రకటించాడు - రిపబ్లిక్ స్థాపన జరిగిన నాటి నాల్గవవార్షికోత్సవంలో ప్రసంగిస్తూ సుకర్నో ఈ విధంగా ప్రకటించాడు.

రిపబ్లిక్ చతుర్థవార్షికోత్సవం జరపటానికి బటేవియాలో రిపబ్లిక్ కార్యాలయం దగ్గర 50 వేల మందికి పైగా ప్రజలు గుమికూడారు. 'రిపబ్లిక్ స్థాపన తరువాత బటేవియాలో ఇంతపెద్ద సమూహం ఎన్నడూ లేదు. ఉత్సవాల్లో పాల్గొనవలసి ఉన్న మంత్రులు, సమితి మధ్యవర్తి సంఘ సభ్యులు జన సమ్మర్దంలో నిర్ణీత స్థలానికి చేరలేకపోయినారు.

బొంబాయిలో

నేడు బొంబాయిలో ఇండోనీసియన్ స్వాతంత్ర్యదినోత్సవం ఇండోనీషియాలిగ్ ఆఫ్ ఇండియా, బొంబైరాష్ట్ర కాంగ్రెస్ సంఘాల ఆధ్వర్యాన జరుపబడినది.

డచ్ పార్లమెంటులో వితండ వాదాలు

హేగ్, ఆగస్టు 16. నిన్నటిదినం డచ్ దిగువ పార్లమెంటులో ఇండోనీషియా వ్యవహారాలపైన చర్చ జరిగింది. జావా యుద్ధవిరమణ ఉత్తరువుల అనంతరం ఇండోనీషియా సైనికులు సురాబాయా నగరంలో ప్రవేశించినట్లూ రహస్యంగా దాక్కున్నట్లూ ఒక అభియోగాన్ని సభ్యులకు తెలియజేశారు. దానిపైన అనేక వితండవాదాలు చెలరేగినై.

"ఇండోనీషియాలో శాంతి భద్రతలు యేర్పడటం అత్యవసరం. ఈ పరిస్థితి కార్యాచరణలో నిరూపించబడాలి" అని డచ్ విప్లవ ప్రతికూల పార్టీనాయకుడు జె. స్చౌటన్ అన్నారు.

"కడచిన రెండు యుద్ధ విరమణ ఉత్తరువులునూ ఇండోనీషియనులు పాటించలేదు. జోగ్జకర్తాలో ఇండోనీషియన్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించబడేదో జరిగిపోయింది. అంతకుమించి ప్రభుత్వం ఇక ముందుకు పోగూడదు. ఈ సమస్యను తేల్చటం తమవల్ల నయ్యే పనిగాదనీ, డచ్ ప్రభుత్వమే స్వతంత్రంగా చూసుకుంటుందనీ, ఐక్యరాజ్యసమితి కమిషన్‌కు చెప్పెయ్యండి. న్యూగినియా, యేమైనాపరే, శాశ్వతంగా డచ్‌వారి క్రిందే వుండితీరాలి. అని కాథలిక్ స్వతంత్రపార్టీ ప్రతినిధి వల్టర్ అన్నారు.

'నిర్మితమైన విధానాన్ని దేన్నీ పార్లమెంటుతో ఆలోచించకూడదనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించితే, రౌండు టేబుల్ సమావేశంలో మన ప్రతినిధుల స్థానం బలపడుతుంది. ప్రస్తుతం ఇండోనీషియాలో ఆధిపత్యం వహించుతున్నది. ఇండోనీషియా ప్రభుత్వమా ఇండోనీషియా సైన్యమా అని ప్రశ్నించుతున్నాను,' అని స్వతంత్ర పార్టీ ప్రతినిధి పి జె. జౌడ్ అన్నారు. 'అసలు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఐక్యరాజ్యసమితి కమిషన్ స్థానమేమిటో ముందు తేలాలి' అన్నారు.

కమ్యూనిస్టు ప్రతినిధి ప్రసంగించుతూ 'ఈ రౌండ్ టేబుల్ సమావేశం వ్యర్థం. ఫెడరలిస్టులను పెనక్కు నెట్టి రిపబ్లికనులను ముందుకు తేవాలనే ప్రయత్నం జరుగుతోంది. ఇండోనీషియాలో మానవ తూరి మళ్ళీ సైనికచర్యలు ప్రారంభించాలనే ఆలోచనతో జరుగుతోంది. సామ్రాజ్య వ్యతిరేకశక్తులను దెబ్బతీయటానికి ఈ తతంగమంతా చేస్తున్నారు. పట్టి నిష్ప్రయోజనం' అన్నారు. చర్చ తిరిగి రేపటికి వాయిదా పడ్డది.

విమానముల పెట్రోలుకు పన్ను తగ్గింపు

మదరాసు, ఆగస్టు 17: పౌరవిమానములకుపయోగించు పెట్రోలుకు 1949 ఆగస్టు 1 నుండి రాష్ట్రీయ పన్నులో 50% మినహాయింపు ఇచ్చుటకు మదరాసు ప్రభుత్వం నిశ్చయించినది.

ఢిల్లీలో జేబుదొంగల హడావిడి

న్యూఢిల్లీ, ఆగస్టు 16 నిన్నటిదినం ఢిల్లీలో, స్వాతంత్ర్యోత్సవాల సంరంభంలో, సందడిలో ఘడాబుజేగా జేబుదొంగలు విచ్చలవిడిగా చెలరేగారని ఒకపోలీసు అధికారి తెలియజేస్తున్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పతాకాన్ని యెగుర వేస్తుండగా 'విశ్వేశ్వరా' అనే వృద్ధపౌరుడు ఒకాయన పైకి జండా వంక చూస్తూ, సంతోషంతో బళ్లుమరచి జయజయ ధ్వానాలు చేశారు. తీరా ఉత్సవం పూర్తి అయినతరువాత చూసుకుంటే ఆయన జేబులోవున్న రెండువేల రూపాయలూ చేతినున్న గడియారం కనిపించలేదు.

మరొకాయన స్వాతంత్ర్యోత్సవాలు చూచి ఇంటికి తిరిగివచ్చేసరికి, రిడింగ్ రోడ్డులోవున్న ఆయనఇంట్లో దొంగలు ప్రవేశించి 5 రూపాయల నగకట్టు సూరించారు

మ్యూజియం రోడ్డులోని మరో ఇంట్లో కూడా దొంగలు పడ్డారు.

జేబు దొంగతనాలు చాలాజరిగినై. ఒకపెద్దమనిషి భారీజేబును తడుముతుండగా ఒక్కడుమాత్రం పట్టుబడ్డాడు.

పాకిస్థాన్ అభినందనకు రాజాజీ ప్రత్యుత్తరము

న్యూఢిల్లీ, ఆగస్టు 16. మా స్వాతంత్ర్యోత్సవ సమయమున మీరు పంపిన అభినందనలకు, శుభాకాంక్షలకు నేను మీకు హృదయ పూర్వకముగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. మనదేశములమధ్య సఖ్యభావము పెంపొందునని మీతోబాటు నేనును నా ప్రభుత్వము ఆశించుచున్నాము." అని భారత గవర్నరు జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు పాకిస్థాను గవర్నరు జనరలు స్వాతంత్ర్యదిన సందర్భమున పంపిన అభినందన సందేశమునకు సమాధానమిచ్చుచు చెప్పుచున్నారు.

'విదేశీ దిగుమతులను తగ్గించుకోవాలి'

భారత ప్రభుత్వ ఖజానా మంత్రి హెచ్చరిక

ఢిల్లీ, ఆగస్టు 17: ఇండియాప్రభుత్వపు ఖజానామంత్రి డా॥ జాన్‌మత్తయిగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి.

విదేశములనుండి మనము తెప్పించుకొనెడి సరకుల దిగుమతులను తగ్గించుకోవలసియున్నది. ఆవిషయములో మనము మనకుగల విదేశీ ద్రవ్యమారకపు అవకాశపరిమితులకు లోబడి విదేశీసరకులను తెప్పించుకోవలెను. ఇటీవల ఇండియాకు ఇంగ్లాండుకు జరిగిన ద్రవ్యవిమయక ఒడంబడికనుబట్టి, మనకుగల విదేశీ ద్రవ్య మారకపు పరిమితి విశదమగుకాగలదు. కనుక మధనము విదేశాలనుండి యేయే సరకులను ఎంతవరకు తెప్పించుకొనగలమో నిర్ణయించుటకు ఇండియా ప్రభుత్వపు వివిధ వ్యవహారశాఖల మంత్రుల కమిటీ యొకటి ఏర్పడి మన దిగుమతులకొక పథకమును తయారుచేయుచున్నది. ఈకమిటీయొక్క పని యీ మాసాంతమునకు పూర్తి కాగలదు. ఈ వివిధ శాఖామంత్రుల కమిటీలో ఖజానామంత్రి, వ్యాపారశాఖా పరిశ్రమశాఖామంత్రి, సప్లయిశాఖామంత్రి చేరియుందురు. వీరు తయారుచేసిన పథకము మంత్రివర్గము యొక్క, ఆర్థిక వ్యవహారకమిటీచే ఆమోదింపబడును. ఈ పథకమును వ్యాపారశాఖామంత్రి అమలుపరుచును. దిగుమతి చేసుకొనువారికి యథేచ్ఛగా లైసెన్సుల నిచ్చుపద్ధతిని తరచు మార్పుచేయుచుండుటవల్ల చాలా అవకతవకలు జరిగినవనియు ఇటీవల ఇంగ్లాండుతో వ్రాసికొనబడిన ద్రవ్య ఖాతా రుసూమాతో పరిస్థితి చక్కబడినదనియు కొందరు సూచించిరి. కాని అట్టి సూచనలను నేను గర్హించుచున్నాను.

ఓపెను జనరలు లైసెన్సుపద్ధతివల్ల చాలా విదేశీద్రవ్యము ఖర్చు అయిపోవుచున్నదని గత జనవరి మాసంలో వారు తెలిసినది. మనదేశానికి కావలసిన విదేశీ సరకులు చాలా కలవు. కాని యీ అవసరము పూర్తిగా తీర్చకపోవుటవల్ల అట్టి గిరాకి అవసరములను తృప్తిగా తీర్చుటకై విదేశీ దిగుమతులలో హెచ్చుదల కొంత ప్రారంభములో నుండుననియు అటు పిమ్మట త్వరలోనే యీ విదేశీ దిగుమతులు క్రమేణ తగ్గిపోగలననియు తలంచితిని. కాని, నా యీ కోరిక ఫలించలేదు. స్టర్లింగు నిల్వ ఒడంబడిక ఎంతవరకు ఏ రీతిగా అమలుజరిగినదో పరిశీలించుటకై ఇంగ్లాండు ఇండియా ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన సమష్టి సంప్రతింపు కమిటీ ఫిబ్రవరి మాసములో సమావేశమయ్యెను. ఇంకా మరికొంత స్టర్లింగు ద్రవ్యమును ఇండియా ప్రభుత్వమునకు వసూలు యివ్వవలెనని కోరబడెను. అందుకు బ్రిటిషువారి జవాబు చాలా ఆలస్యంగా వచ్చెను. అందువల్ల మే నెలవరకు యీ విషయంలో నిర్ధారణగా చెప్పగలుగ వీలు కలుగలేదు.

సెప్టెంబర్‌లో బ్రిటిష్ లేబర్‌ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం

లండన్, ఆగస్టు 15: వచ్చే కొలది వారాల్లో బ్రిటన్‌లో పారిశ్రామిక శాంతి నెలకొల్పటానికి అట్లీ తీవ్రంగా ప్రయత్నించుతున్నారు. ఉన్న తగాయిదాలన్నిటిని పరిష్కరించి వేయటానికి తన నాయకత్వంక్రిందనే ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని స్థాపించారు.

వచ్చే నెల వాషింగ్‌టన్‌లో జరుగనున్న డాలర్ సంప్రదింపులు పూర్తి అయేవరకూ, దేశంలోని ఉత్పత్తులు దెబ్బతినకుండా కాపాడుకొనకపోయినట్లయితే, అమెరికాలో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంపట్ల చాలా వైమనస్యం పెరుగుతుందని, అమెరికాలోని మిత్రులు అట్లీని హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

అందుచేత యే విధంగానైనా పని భంగం జరగకుండా చూడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అదికాగ ఈ విషయమై తగిన బందోబస్తులు చేయకపోయినట్లయితే సెప్టెంబర్ వచ్చేసరికి దేశంలో రాజకీయ కల్లోలం పెచ్చుపెరుగుతుంది కార్మిక ప్రభుత్వం పతనమై పోవచ్చునని భయపడుతున్నారు.

అలాంటి క్లిష్టపరిస్థితి యేర్పడితే సమర్థించటానికి సావకాశంగా, ఆగస్టు 27 వ నేటికి మంత్రులంతా తిరిగివచ్చి తమ తమ స్థానాల్లో సిద్ధంగా వుండాలని అట్లీ ఉత్తరువులు జారీ చేశారు.

అమెరికన్ ప్రభుత్వంలో, ఒక సంఘర్షణ బయలుదేరింది. వచ్చే సమావేశాలలో, ఆర్థిక, చలామణీ సమస్యలను, తక్కిన సమగ్రమైన అంతర్జాతీయ పరిస్థితి అంతటి దృష్ట్యానూ చర్చించాలని కొంతమంది పట్టబడుతున్నారు.

ఒరసిన ప్రకోపించిన చర్మము ఇక ఉండదు

పసిబిడ్డ లేత చర్మము అతిసుకుమారము గా ఒరసి గుండు అగును. నీళ్లుపోసిన తరువాత మరియు గుడ్డ మార్చినప్పుడు, ప్రతిసారి ప్రపంచ ప్రఖ్యాతిగన్న 'బోరోఫాక్స్' అయింట్ మెంటును కొంచెము రాయండి. ఎంతో స్వచ్ఛమైనది, రక్షణ నిచ్చేది మరియు శమనగా ఉండేది (లెనోలైన్ కల్గియున్నది). పసిబిడ్డకు ఏదైతే మంచిదో, అదే మీ చర్మానికికూడ మంచిది--ఆంధ్రవికారమైన మచ్చలకు, మొటిమలకు, చర్మకాఠిన్యానికి, చెమట పొక్కులకు.
'BOROFAX'
"బోరోఫాక్స్" గ్రాండ్ అయింట్ మెంట్
పసిబిడ్డ లేత చర్మానికి - మరియు మీ చర్మానికి
బరోస్ వెల్‌కమ్ అండ్ కో. వారి తయారీ.

కొండలమీద వీచే చల్లని మందమారుతమువలే!
వాతాపరణము ఎంత వేడిగా నున్నప్పటికి టాంకో యుడికులోను మీరు కలతజెందకుండ, నెమ్మదిగా నుండునట్లుచేయును. మంచుతో కప్పబడిన కొండలమీద వీచే చల్లని మందమారుతమువలె దీనియొక్క రమ్యమైన పరిమళము అలసిన మెదడుకు ఉల్లాసమును చేకూర్చును. ఉపశమనము గలుగజేయు దీని స్పర్శ అలసటను పారద్రోలును.
టాంకో
యుడికులోన్ Tanco Eau de Cologne

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

పాపాయికి
ఈ మిఠాయిలు యిష్టము—కారణం!...
అవి చాలా రుచికరమైనవి.

తాతయ్యకు
ఈ మిఠాయిలు యిష్టము—కారణము
అవి చాలా స్వచ్ఛమైనవి, హితమైనవి.
ప్రతివారికి ప్యారీ మిఠాయిలు యిష్టము
Parry's
ప్యారీస్
స్వచ్ఛమగు వస్తువులతో తయారు
ప్యారీ & కం. లి., మద్రాసు
శ్రేష్ఠమగు మిఠాయిలను తయారు చేయువారు

కమ్మని రుచులు.

'దేశభక్తుని తుదిసందేశం ఆంధ్రులకు శిరోధార్యం'

సంతాపసభలో నగరప్రముఖుల ఉద్బోధ: ఈ ఏడాదిలో గా రాష్ట్రం సాధించాలి

మదరాసు, ఆగస్టు 17: "దేశభక్తుడు ఆఖరురోజున గూడ గాంధిమహాత్ముని సత్యాహింసల ననుసరించుమని దేశీయులకు సందేశం వ్రాయుచు చనిపోయెను. విశాలాంధ్ర పరిషత్తు జరిపి ఆంధ్రరాష్ట్రం కొరకు కృషి చేయుకోరెను.

నూతన రాజ్యాంగవిధానంక్రింద ఏర్పడ్యాలలో వచ్చే జనవరిలోగా ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించబడునని ఆతనునమ్మేడు. ఆతనికున్న పట్టుదలతో మనవంతా యీ పాలుపైడు నెలలలో పనిచేస్తే వస్తుందని నాకు నమ్మకముంది. వారి ఆత్మ అందరిలో ప్రవేశించి, మనచే యీపని చేయించుగాక." అని నేడు చన్నపురి ఆంధ్రమహాసభలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ బులుసు సాంబమూర్తిగారు, నుడివిరి. జిల్లా కాంగ్రెసు సంఘంవారు సభనుఏర్పాటు చేసిరి. శ్రీ ప్రకాశంపంతులు, ఆ. కాశేశ్వరరావు గార్లు ప్రసంగించినపిమ్మట అధ్యక్షులు ప్రతిపాదించగ, సభవారంతా లేచినిలచి పానుభూతి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించిరి.

ముందుగ కాశేశ్వరరావుగారు ప్రసంగించుచు, తా మతనివద్ద జూనియరు వకీలుగా నుంటినని యు, తమకతేసే గురువని యు చెప్పి ఆతని త్యాగశీలతనుగూర్చి అనేకవివరములను తెలిపిరి.

1925 నుండి కుటుంబంలో యిక్కట్లు లేకుండా వుంటే గాంధిగారు ఆతన్ని కాంగ్రెసు అధ్యక్షునిగ చేసియుండును. 86 ఏండ్లుగ ఆతను కృషిచేసిన ఆంధ్ర రాష్ట్రం రాలేదు. అది భగవదేచ్ఛ. దాన్ని సంపాదించే బాధ్యత మనపైనుంది. మునిసీపలు కౌన్సిలరు, లేక జిల్లాబోర్డు ప్రెసిడెంటు గిరి కాని, మంత్రివర్గంకాని లేకుండానే దేశసేవచేసి తన శీలం త్యాగం వల్లనే అందరికన్న ఎక్కువ గౌరవం పొందేడు. కాబట్టి పదవులకు ఆశ పడరాదని ఆతని జీవిత సందేశం మనం గ్రహించాలి.

శ్రీ ప్రకాశంగారు

శ్రీ ప్రకాశం పంతులుగారు, గాంధి శిష్యులు 15 మంది అనేకవిధాల మారేరు గాని ఏ విధంగాను మారనటువంటి శిష్యుడు వెంకటప్పయ్య అనిరి. గాంధి రెండురోజులకు చనిపోతాడనగా వెంకటప్పయ్య ఒక లేఖ వ్రాస్తే అది ఆతను రాసేడు కనుక వెంటనేనమ్మి ప్రార్థనానంతరం సభలో గాంధి ఆ లేఖనువల్లడి చేసేసరికి శిష్యులందరికి కష్టమయిపోయింది ఇప్పటివి కొం. వెంకటప్పయ్య చెప్పినమెలకువలనే కాంగ్రెసులో వారంతా జాగ్రత్తగానుంటున్నారు. ఆతనిను లోపాలు, కష్టములుసహించలేడు. కుళ్లుంటే పోగొట్టే రకం కష్టపడలేదు. జాతీయమరణం ధృవం అన్నారు. గనుక, వెంకటప్పయ్య పోయేవంటే విచారింపనిలేదు. గాంధికూడా సత్య సత్యం అంటూనే, కొన్నిసత్యాలు బయటకు చెప్పక అణచియుంచి, బాధపడేవాడు. వెంకటప్పయ్య అట్లుగాక నిర్భయంగా ఎక్కడలోపాలుంటే, ఎక్కడ కుళ్ళుంటే దాన్ని బయలుపెట్టేవాడు. కనవిధితాను నెరవేర్చేవాడు. ఆతని ఆత్మకు పూర్ణహృదయంతుదిరిందని నమ్ముచు వారి విడ్డలకు పానుభూతి చెబుతాం." అని ప్రకాశంగారు నుడివిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు బెజవాడలో జరిగిన ఆంధ్రపరిషత్తునందు బెజవాడపౌరులు తమవూరే ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్నంగా నుండాలని పట్టుపట్టక మదరాసునకు అంగీకరించినందుకు సంతోషించిరనియు, విశాలాంధ్రపరిషత్తు ఒకటిజరుప తమకు (29 తే) సూచించినియు, అట్టిపరిషత్తు అట్టోబరు 9 న జరుపగలమని ఆశించుచున్నామనియు చెప్పిరి.

రాయసం వెంకటశివుడుగారి ప్రకటన

ఆంధ్రావనియం డ్లెను, తన దేశభక్తికిని, సుశీలతకును బ్రసిద్ధనొందిన కొండవెంకటప్పయ్య పంతులుగారు, ఈ ఆగస్టు 15 వ తేదీ ఉదయమున, గుంటూరులో స్వగృహమున స్వర్గస్థులగుట మిగుల విసాదకరము - కాని, స్వతంత్ర సమరమున శత్రువున కెన్నడును వెన్నీయని యీ యోధుడు చనిపోవుటకు దేశ స్వతంత్ర వర్ధంతి దినమె యొకవిధముగ మిక్కిలి తగియున్నదని చెప్పవచ్చును.

ఆ మహా మహునియందు ప్రజలనేకములు గలవు. కాని వీని యన్నిటికంటె దేశభక్తి, దైవవిశ్వాసము, సత్యసంధత, ఋజువర్తనమును ముఖ్యమైనవి - పద సంపదయొక్కయు, కష్టసుఖముల యొక్కయు, కఠినశోధనల కెన్నడును జంకనిసత్యనిరతి, యుక్త ప్రవర్తనమును, ఆయనసమ్మెళ్ళకాలాక సందర్భమున మిక్కిలి ఆకలితోనుండి అన్నమునకు గూర్చుండు సమయమున తనను బంధితునిజేసి న్యాయస్థానమునకు గొనిపోవ పోలీసులు తెచ్చినమోటారు బండిసెక్క సెంతమాత్రమును గొంకక ఆరోజంతయు నుపవాసము చేసిన స్వార్థత్యాగి యీతడు-కారాగృహమున నుండునపుడు ఆగడముగ మెలంగి, రక్షక భటులకు తొందర గలిగించుటయే తమ పరమావధిగజేసికొని సంతోషించెడి తోడి సత్యాగ్రహఖైదీలకు, శాంతము యుక్తప్రవర్తనయును నేర్పజాలిన ధీరుడీతడు—ఇంకొక సత్యాగ్రహ సందర్భమున న్యాయస్థానమందు ఈయన విచారణ జరుగునపుడు నే నుండుట తటస్థించెను. అప్పుడు శరీర స్వాస్థ్యము తప్పియుండు వెంకటప్పయ్యగారిని గురించి యింటగలవారు అలజడిలోనుండిరి. "ముద్దాయికి వేయి రూపాయల జరిమానా; లేనిచో, ఆరునెలల ఖైదు" అని దండనాధిపుడు పలుకునపుడు మిత్రుని పక్షమున నేను లేచి, "జరిమానా యిదె జమకట్టుచున్నాను. ముద్దాయిని విడిపించుడు"ని కోరగా, జేవురించిన ముఖకమలముతో పంతులుగారు లేచి "నా కిష్టములేక చెల్లింపబడు జరిమానా న్యాయస్థానమువారు పుచ్చుకోవద్దు - నన్నవమాన పరుపవలెనేగాని, నా నిజమైన స్నేహితులెవరును జరిమానా చెల్లించబూనరు" అని గట్టిగాజెప్పి వేసిరి!- తన వ్యాధిగాని ఇంటగలవారి రోదనములుగాని తన విధి కార్యములకు విఘ్నములుగా పరిగణింపకుండెడి ధీరుడీయన!

తనవలెనే రాజకీయములను నీతినియమములతో మేళవించి ఎట్టిశోధనములందును స్వార్థత్యాగమును ప్రదర్శింపగల ఆత్మపరిపాకమందిన మహనీయుడీయన యని గ్రహించియే గాంధిమహాత్ముడు, వెంకటప్పయ్యగారి యందిపార విశ్వాసముగలిగియుండిరి. ఈ యాదర్శపురుషుని యదుసుజాడలనడిచి, ఆంధ్రసోదరులు అన్నివిధములను స్వతంత్రతలను సంపాదించి యనుభవింతురు గాక!

'మహనీయవ్యక్తి'

"సత్యశాలములు, న్యాయధర్మములు, మానవుని యశోవిరాజితము చేయు శక్తులు ఈ ఉపనిషత్సూక్తుల కనుగుణ్యంగా జీవితమును సాగించిన మహనీయుడు కొండవెంకటప్పయ్యపంతులుగారు" అని ఆంధ్ర రాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్ కార్యదర్శి ప్రకాశచంద్ర శతపథిగారు వెంకటప్పయ్యగారి మరణవార్త వినగానే సంతాపాన్ని వెలిబుచ్చుతూ అన్నారు.

స్వాతంత్ర్యోత్సవాలు

బందరు

స్వాతంత్ర్యోత్సవంలో బందరు ప్రజలు మహోత్సాహంతో పాల్గొన్నారు. సాయంకాలం కాంగ్రెసుసంఘ ఆధ్వర్యాన రాష్ట్రపతి పట్టాభిగారి యింటివద్ద నుండి పెద్ద ఊరేగింపు బయలుదేరినది. తరువాత కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. రాళ్ళపల్లి అమృతరామయ్య, చిట్టాబాలకృష్ణశాస్త్రి, ఉన్నవ కృష్ణయ్య, కొడాలి ఆంజనేయులు మున్నగు ప్రముఖులు ఉపన్యసించారు. జిల్లా కలెక్టరు పి. క్రోంబీగారుకూడా ప్రసంగించారు.

గుంటకల్లు

ఉదయం 8 గంటలకు స్థానిక కాంగ్రెస్ సంఘంవారు, 8 గంటలకు పురపాలక సంఘంవారు ఊరేగింపులు జరిపారు. సాయంత్రం 8 గంటలకు కాంగ్రెసువారు బహిరంగసభ ఏర్పాటు చేశారు.

అనంతపురం

అనంతపురం టౌనింగు స్కూలు విద్యార్థులసంఘం నేడు స్వాతంత్ర్యోత్సవము చేశారు. 11 గంటలకు దాదాపు 2000 మంది బీదలకు అన్నదానము చేయబడినది. సాయంత్రం వస్త్రదానం జరిగింది.

తిరుత్తని

నేడిచ్చట పలుచోట్ల జాతీయపతాకావిష్కరణముతో స్వాతంత్ర్యోత్సవం వైభవంగా జరిగినది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినది. బీదలకు అన్నదానం జరిగినది. సాయంత్రం వి. సుబ్బానాయుడుగారి అధ్యక్షతన రేడియో మైదానమున గొప్ప బహిరంగసభ జరిగింది.

చీరాల

చీరాలలో జరిగిన స్వాతంత్ర్యోత్సవములలో పతాకప్రతిష్ఠ, చెట్లు నాటుట, బడిపిల్లలకు మిఠాయి పంచుట మొదలైన వాటికి ప్రాముఖ్య మెక్కువ ఇవ్వబడినది.

కిష్కింధపాలెం

శ్రీ కొల్లిశేషయ్యగారిఅధ్వర్యంక్రింద గ్రామకాంగ్రెసువారు జయప్రదంగా ఉత్సవంచేశారు. గాంధీ విగ్రహంవద్ద జాతీయపతాకప్రతిష్ఠ శ్రీ నంబూరి కృష్ణమూర్తిగారిచే జరుపబడినది.

విజయనగరం

స్థానిక కస్తూరిబా స్మారక పఠన మందిరంలో డా॥ ఎ. ఎల్. నారాయణగారి అధ్యక్షతను సభజరిగినది. పఠనమందిరంలో జరిగిన వ్యాసరచనపోటీలలో గెల్చినవారికి బహుమతులివ్వబడినవి. నేటి ప్రజాసమస్యలపై కొందరు ప్రముఖులు ప్రసంగించారు.

గోవాడ

ఆలపాటి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. సర్దార్ పటేల్, ఆచార్యరంగాల పటములు ఆవిష్కరింపబడినవి. చెట్లునాటు కార్యక్రమం అనేకచోట్ల జరిగినది.

తిరుపతి

ఇచ్చట అనేకసంస్థలతరపున ఉత్సవములు జరిగినవి. పురపాలక సంఘావరణంలో అధ్యక్షులు శ్రీ సి. యస్. రామయ్యగారు పతాకము నావిష్కరించారు. అనేక దేవాలయములలో పూజా పురస్కారములు జరిగినవి. వెంకటేశ్వర కళాశాలలో డా॥ పట్టాభి, రాజేంద్రప్రసాద్‌గార్ల పటములావిష్కరింపబడినవి.

జగ్గయ్యపేట

స్వాతంత్ర్యోత్సవ సందర్భములో నేతాజి విగ్రహం బహిర్గతం చేయబడింది. సాయంత్రం డా॥ శోభనాద్రిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది.

మారుటేరు

శ్రీ బండారు వెంకటనారాయణగారు పతాకోత్సవమును జరిపారు. శ్రీ వెలగలగొండారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

నంద్యాల

పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన స్వాతంత్ర్యోత్సవం దివ్యంగా జరిగింది. సాయంత్రం జి. వెంకటరెడ్డి (ఎమ్. ఎల్. ఎ.)గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య (ఎమ్. ఎల్. ఎ.)గారు ఉపన్యసించారు.

రాజమండ్రి

చాలా సంస్థలవారిక్కడ పతాకోత్సవం జరిపారు. 9 గంటలకు సుబ్రహ్మణ్య మైదానంలో పట్టణ కాంగ్రెసు వారు పతాకోత్సవం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఊరేగింపు జరిగినతర్వాత అదే మైదానంలో బహిరంగసభ జరిగింది. పట్టణకాంగ్రెసు అధ్యక్షులు డా॥ కె యల్. వరసింహారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు శ్రీ బ్రాహ్మడి లింగరాజుగారు మున్నగు ప్రముఖు లుపన్యసించారు.

ఏలూరు

ఉదయం పోలీసు మైదానంలో పోలీసు విన్యాసాలు జరిగినవి. సాయంకాలం పట్టణ కాంగ్రెసువారు, జిల్లా కాంగ్రెసువారు వేర్వేరుగా సభలు ఏర్పాటుచేశారు. ప్రజలంతా ఉత్సాహంగా ఉత్సవాలలో పాల్గొన్నారు. అంజుమన్‌వద్ద జనాబ్ బజలే అలీ సాహెబ్‌గారిఅధ్యక్షత క్రింద ఒక సభ జరిగినది.

పొన్నూరు

వివిధ సంస్థలవారిక్కడ వేర్వేరుగా ఊరేగింపులు జరిపారు. హైస్కూలులో బహిరంగసభ జరిగినది. దానికి పాముల పాటి బుచ్చినాయుడుగా రధ్యక్షతవహించారు. గోగినేని లక్ష్మీ నారాయణగారు ఉపన్యసించారు.

పలుచోట్ల మొక్కలు నాటబడినవి. వ్యతిరేక ప్రదర్శనములు చేయుటకు తయారవుతున్న కొందరు కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారు.

నందికొట్కూరు

ఇక్కడ శ్రీ కె. రామానందంగారు పతాకోత్సవం జరిపారు. సాయంత్రం శ్రీ ఆలకొండ వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో డా॥ రహీంసాహిబ్, బి. నారాయణ, బి. కృష్ణమూర్తి, ఎమ్. కె. లింగం మున్నగువారు ప్రసంగించారు.

గుడివాడ

అనేకచోట్ల పతాకోత్సవాలు, మొక్కనాటు కార్యక్రమం జరిగినవి. సాయంత్రం 8 గంటలకు పట్టణకాంగ్రెసు ఆధ్వర్యాన, శ్రీ ఎమ్. రామారావుగారు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ యన్. బి. యస్. ప్రసాదరావుగారు, ఎమ్. గుర్రాజుగారు ప్రసంగించారు. 5-30 కు శ్రీ జె. ఇమాన్యుయెల్‌గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

అనపర్తి

శ్రీ ఎ. శరణ్యాచార్యులుగారి అధ్యక్షత నొక బహిరంగసభ, శ్రీ గొలుగూరి వెంకటరెడ్డిగారి అధ్యక్షత నొక బహిరంగసభ జరిగినవి. స్థానిక కమీషన్ ఏజెంట్లు యువజన కాంగ్రెసు సంయుక్తముగా సాయంత్రం 6 గంటలకు మరొక బహిరంగ సభను శ్రీ ద్వారంపూడి వెంకటరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిపారు.

కాజ

కృష్ణా జిల్లా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు పంచాయతీ సంఘ భవనం పై జాతీయ పతాక మెగురవేశారు. వారి అధ్యక్షత క్రిందనే గొప్ప బహిరంగసభ కూడ జరిగింది.

మదనపల్లి

స్థానిక హిందూస్థానీ డ్రామా మండలి వారు స్వాతంత్ర్యోత్సవమును వైభవంగా జరిపారు. హిందూ మహమ్మదీయ సఖ్యతను నిరూపించే "హిందూస్థాన్ ఏక్ హై" అను హిందీ నాటకమును గూడా ప్రదర్శించారు.

యాకమూరు

ఉదయం శ్రీ చొప్పరపు కోటయ్యగారిచే జండా ప్రతిష్ఠ జరుపబడింది. ఊరేగింపు అనంతరం శ్రీ కొసనం క్రిష్ణయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

విస్సాకోడేరు

కాంగ్రెస్ సంఘం వారు స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. దేశరాష్ట్రకులైన మహావీరుల సంస్మరణానంతరం పతాకప్రతిష్ఠ జరిగింది.

ముదునూరు

శ్రీ నాగులపల్లి సీతారామయ్యగారిచే పతాకావిష్కరణం చేయబడింది సాయంత్రం ఊరేగింపు అనంతరం శ్రీ బెన్ జిమన్‌గారి అధ్యక్షతను సభ జరిగింది అనేకచోట్ల మొక్కలు, పాదులు నాటబడినవి.

యలకుర్రు

శ్రీ శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారి జన్మస్థలమైన యలకుర్రు గ్రామంలో స్వాతంత్ర్యదినం చాల వైభవంగా జరిగింది. శ్రీ కాశీనాథుని బుచ్చయ్యలింగం గారి అధ్యక్షత క్రింద సభ జరిగినది. ప్రస్తుతకాలంలో కాంగ్రెసు నైతిక పతనాన్ని గూర్చి, కాంగ్రెసును పునరుద్ధరించ వలసిన ఆవశ్యకతను గూర్చి శ్రీ లక్కోజు వసుల సుందర రామయ్యగారు మల్లంపల్లి కుమారబ్రహ్మానందంగాయ, పెమూరి వెంకట్రామయ్యగారు కాశీనాథుని సుబ్రహ్మణ్యంగారు ఉద్ఘాటిస్తూ ప్రసంగించారు.

తెనాలి మ్యునిసిపాలిటీ

మదరాసు ఆగస్టు 17: తెనాలి మ్యునిసిపాలిటీ ఎన్నికలకు ఈ క్రింది కార్యక్రమము నిర్ణయించి ప్రభుత్వం ప్రకటించినది:

నామినేషనుల స్వీకరణ 1949 ఆగస్టు 24; నామినేషనుల పరిశీలన ఆగస్టు 29, నికర నామినేషనుల జాబితా ప్రకటన అప్పీలులేని యెడల సెప్టెంబరు 2, అప్పీలున్నచో సెప్టెంబరు 8, ఓట్లు తీసికొనుట సెప్టెంబరు 15, ఓట్లు లెక్కించుట సెప్టెంబరు 16

తాడేపల్లిగూడెంలో 144 వ సెక్షన్ అమలు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 15: స్థానిక సబ్ మేజస్ట్రేట్ తాడేపల్లిగూడెం తాలూకాలో ఒక నెలరోజులు ఏ విధమైన ఊరేగింపులు బహిరంగసభలు జరుపరాదని నిషేధించుచూ, 144 వ సెక్షను జారీచేసిరి

బందరు హిందూ కళాశాల

మచిలీపట్నం, ఆగస్టు 15. స్థానిక హిందూ కాలేజీ పరిపాలన, ఆర్థిక పరిస్థితులను గురించి ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు లక్కరాజు సుబ్బారావు పంతులు సి. సి. రెడ్డి గార్లు గల కమిషన్‌ను పంపి విచారణ చేయించి వచ్చిన రిపోర్టు, విశ్వ విద్యాలయం వారు పంపిన 50 ప్రశ్నలకు యివ్వబడిన జవాబుల పై విశ్వ విద్యాలయం వారు గత జూన్ మాసంలో యీ కళాశాల పై కొన్ని చర్యలు తీసుకొనుటకు తీర్మానించినారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో కళాశాల ఉపాధ్యాయులు యూనివర్సిటీ అధికార్ల వదకు రాయబారం వెళ్లెదరని తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక మహాజన సభలు

ఏలూరు, ఆగస్టు 16: ఈనెల 23, 24 తేదీలలో ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక మహాసభలు ఏలూరు హిందూ యువజన సంఘ భవనంలో జరుగనున్నవి. వీటికి వివిధ ప్రాంతములనుండి శిల్ప పారిశ్రామిక విద్వత్పరిశోధకులను రావించుటకు ఏర్పాట్లు చేయబడినవి. శ్రీ ఎస్. బి. సచ్చిదానందం (విశాఖపట్నం) గారధ్యక్షత వహిస్తారు. మద్యనిషేధ శాఖామంత్రి గౌ॥ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోపన్యాసం చేస్తారు. ఇంకా అనేకులు ప్రముఖులిందులో పాల్గొంటున్నారు.

జేబుదొంగతనం

తిరుత్తని, ఆగస్టు 15: కడపజిల్లా దేవసముద్రం వాస్తవ్యుడగు ఒక పొగాకు వర్తకుడు యీ యూరియందలి పరదేశి మఠము వద్ద గతరాత్రి పడుకొని నిద్రించుచుండగా ప్రక్కదేబును కత్తిరించి అందులోని రు 500ల కరెన్సీనోటును దొంగిలించారు. స్థానిక పోలీసులు యీ విషయాన్ని తెలుసుకొని, దర్యాప్తుచేసి కృష్ణుడు అను వానిని అరెస్టుచేశారు. అతనివద్ద రు 200 లు దొరికినవి. పోలీసులు యింకా దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

లిక్కు ఫ్రూటాను తీసుకొని— మీ దగ్గును నిలుపండి!

దగ్గును మరియు జలుబు బాధలను నివారించుటకు లిక్కు ఫ్రూటా ప్రకృతి మార్గము! శాస్త్రజ్ఞుల కయబడిన ఓషధులు చుట్టుకైన ఆవిరిని ఇచ్చును. ఈ ఆవిరి మీ ఊపిరితిత్తులు మరియు కంఠముమీద నివేదిస్తే శ్వాసనాళములోని అడ్డములను తీసి బాధను ఉపశమనము చేయును పిల్లలకు మరియు శిశువులకు సురక్షితమైనది

బ్రాంకైటిస్ (రొమ్ముపడిగము), కొంప. ఉల్బణరోగము, పిల్లవాండ్రగు, ఎగతుపిరి మొదలైనవాటికి

ఉచితం



ఈ కెమేరా చక్కని ఆకారంతో, మన్నికగా, అతి సూక్ష్మంగా 120 కట్ ఫిలిం పైజ 1½"×3¼" అనైపైన్ ఫొటోలు తియ్యడానికి తయారుచెయ్యబడ్డది. బాక్స్ కెమెరా దర రు. 7-15/- పోర్టింగ్ నెం. 1000 దర రు. 15/- సుళువుగా ఫొటోలు తియ్యడానికి పనికి వచ్చేది. పోస్టేజి రు. 1/8 అదనం. ఆమోదం కాకపోతే దర వాపసు కాగలదు. ఒకేసారి రెండు కెమేరాలు కొనేవారికి పోస్టేజి ఉచితం. 5(2-175)

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపండి.

INDO BRITISH COMMERCIAL Co.
Camera Dept, Halka, 22 [A.N.M.] Amritsar

'జిల్లా బోర్డుల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యం'

స్థానికశాఖామంత్రి చంద్రమౌళిగారి అభిప్రాయం

చెన్నపట్నం, ఆగస్టు 17: 'ఇంతవరకూ సుమారు 572 స్థానాలలో 80 స్థానాలవరకూ ఆంధ్రదేశంలో కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా వచ్చినారు. ప్రతి జిల్లాలోను కాంగ్రెసుకు మెజారిటీ వచ్చునని నమ్మకముంది' అని మద్రాసు ప్రభుత్వ స్థానికశాఖామాత్యులు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి.

సోషలిస్టులు కమ్యూనిస్టులూ స్వతంత్రులూ గూడా పోటీ చేయుచున్నారనియు, గుంటూరు మున్సిపాలిటీలో రాష్ట్ర కాంగ్రెసువారు కమ్యూనిస్టుని ఒకరిని, జిల్లాబోర్డులో మరో కమ్యూనిస్టునీ అభ్యర్థులుగా నిర్ణయించినారనియు, ఈ విషయమై విచారణ జరుగుచున్నదనియు మంత్రిగారు తెలిపిరి. నెల్లూరులో ముగ్గురు కమ్యూనిస్టులు దరఖాస్తు చేసిరనియు ఇద్దరిని త్రోసివేయబడెనని తెలిపిరి. సెప్టెంబరు 1 వ తేదీకి తమిళ సభ్యుల ఎన్నికలు పూర్తి అవగలవనియు, దక్షిణ దేశంలో అన్ని జిల్లాలో ఇదేసమయంలో కొత్త అధ్యక్షులు రాగలరనియు తెలిపిరి.

తిరుత్తని తాలూకా

చిత్తూరు జిల్లాబోర్డులో తిరుత్తని తాలూకాకు ఉన్న 7 స్థానాలలోను 5 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనారు. మిగిలిన రెండు స్థానాలకు పోటీ ఉన్నది. పోటీ లేకుండా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థులు డి. మునిరత్నంనాయుడు తిరుత్తని ఫిర్కా; ఎం. నాగస్వామి నాయుడు మద్దూరు ఫిర్కా; పి. గోపాలరెడ్డి, కనకమ్మసత్రం ఫిర్కా. జనరల్ స్థానం; కె. సి. వెంకట్రాజు. వెడియంగోడు ఫిర్కా; తోటి మునెయ్య, అమ్మవారిపుప్పం ఫిర్కా, రిజర్వు హరిజన్ స్థానం; ఈ కింది స్థానాలకు పోటీ ఉన్నది. కనకమ్మసత్రం ఫిర్కా. రిజర్వు క్రైస్తవ స్థానం. క్రిస్తుదాసు నారాయణసెట్టి (కాంగ్రెస్), జె. ఎస్. ఆండ్రూస్. (స్వతంత్ర), అమ్మవారిపుప్పం ఫిర్కా జనరల్ స్థానం. పి. రామనాథరెడ్డి (కాంగ్రెస్), ఎ. ముత్తువేలప్ప మొదలి (స్వతంత్ర).

తిరుత్తని, ఆగస్టు 17: సెప్టెంబరు 6న జరుగు చిత్తూరు జిల్లాబోర్డు ఎన్నికలలో జిల్లాలోని ఓటర్లందరు కాంగ్రెస్‌నే బలపరచి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందునట్లు చేయవలసిందని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు డి. మునిరత్నంనాయుడుగారు ఒకవిజ్ఞప్తి చేశారు.

మంత్రుల సంచారం

చెన్నపట్నం, ఆగస్టు 17: మద్రాసు ప్రధాని కుమారస్వామిరాజాగారు 20 న మద్రాసులో బయలుదేరి 28 వరకూ యంబత్తూరు, తంజావూరు, ఉదకమండలం ప్రాంతాలలో సంచారం చేయుదురు.

ఆరోగ్యమంత్రి డా॥ రాజన్‌గారు 20 న మద్రాసులో బయలుదేరి తిరుచునాపల్లి జిల్లాలో పర్యటించి సెప్టెంబరు 6 వ తేదీకి మద్రాసు వచ్చెదరు.

ప్రచారమంత్రి భక్తవత్సలంగారు 21 న తిరువళ్ళూరువల్లి రాత్రికి పట్నం చేరుదురు 20 వ తేదీన భక్తవత్సలంగారు పేరంబాకం చూచెదరు.

క్రొత్త

"ఆంగ్లియా" 10 హెచ్. పి. & "ప్రిఫెక్టు" 10 హెచ్. పి.

- ★ అందమైన ఆకారము
- ★ "ఆంగ్లియా"లో క్రొత్త 10 హెచ్. పి. ఇంజను
- ★ "ప్రిఫెక్టు"లో పూర్తి వెడల్పుగల "బెంచి టైపు" ముందుసీటు
- ★ "పెద్ద కారు" విశాల స్థలము
- ★ రుజువుచేయబడిన నమ్మకము
- ★ పెట్రోలులోను ఆయిల్‌లోను మంచి పొదుపరితనము
- ★ అతితక్కువ ప్రారంభ వ్యయము
- ★ ఇండియా అంతటను ఫోర్డు సర్వీసు

Now On Display at Ford Dealers

ఫోర్డు మోటార్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,

బొంబాయి, కలకత్తా, మదరాసులందు అసెంబ్లీ ప్లాంట్లు కలవు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika, Press
No 7, Thambu Chetty St., G. T. Madras.